# మన్నెంలో...

సంపుటి 21 సంచిక 2

ఏప్రిల్ - జూన్ - 2017



## అటవీ హక్కుల చట్టం అమలుపై రాష్ట్ర సదస్సు









ప్రైవేటు సర్క్యులేషన్ కొరకు

**ఎడిటోరియల్ టీం**

పి.యస్. అజయ్‌కుమార్
ఎల్. మల్లిక్
పి. రఘు
పి. త్రినాధరావు
టి. కాంతారావు

**అడ్వైజరీ కమిటీ**

కె. గంగారావు
ఇ. మహాలక్ష్మి
బి. సూర్యం
బి. చక్రధర్
ఎ. సూర్యనారాయణ
ఎ. కృష్ణారావు
పి. గున్నమ్మ

**చిత్రకారులు**

బి. హరి



**ప్రచురణకర్త**

'పరిచయ్'
ప్లాట్ నెం. 110, ఎండాడ
సెనోరా బీచ్ రిసార్ట్స్ దగ్గర
విశాఖపట్నం – 530 045
ఫోన్ : 0891-2526663
2735332
e-mail : mannemlo@laya.org.in
Web : www.laya.org.in

**ముద్రణ**

**రియల్‌టైమ్ కంప్యూటర్ సర్వీసెస్**
29-42-18,
ఎస్.బి.ఐ. కోలని
జడ్జికోర్టు ఎదురుగా
విశాఖపట్నం – 530 020
ఫోన్ : (0891) 2565270


## సంపాదకీయం

ఇతర దేశాల సంగతి మనకు తెలీదు కాని మన దేశంలో తెల్లవారి దగ్గర నుండి అలవాటయినది ఏమిటంటే, సమాజంలో బడుగు, బలహీనవర్గాలు, ఆదివాసీలు వంటి వారి రక్షణ కోసం ఒక పట్టాన చట్టాలు రావు. ఒకవేళ వచ్చినా అవి అమలు కావు. అసలు అమలు కావనే ధీమాతోనే వాటిని చేస్తారనుకుంటా! అదే సందర్భంలో సమాజంలోని బలవంతుల కోసం చేసిన చట్టాలు, చేసిన వెంటనే అమలౌతాయి. ఒకోసారి వెనుక తేదితో అమలౌతాయి కూడా!. అందుచేత మన దేశంలో పేదలు రెండు పనులు చేయవలసి వస్తున్నది. మొదట తమకు ఒక చట్టం కావాలని అడగాలి, గోలపెట్టాలి. అది వచ్చాక దాన్ని "అమలు చేయండి మహాప్రభో" అని మొర పెట్టుకోవాలి. బ్రిటీష్ వారు ఆదివాసీల భూములను ఆదివాసేతరులు కొనుగోలు చేయకుండా 1917లో చట్టం తెచ్చారు. కాని 1924 వరకు నియమాలు (రూల్స్) తయారు చేయలేదు. 1948లో కనీస వేతనాల చట్టం అమలులోకి వచ్చింది. అసంఘటిత కార్మికులు, వ్యవస్యా కార్మికులకు అది ఎన్నడూ న్యాయమైన వేతనాలు ఇప్పించలేకపోయింది. మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో సహితం ఈ చట్టాన్ని అమలుపర్చలేదు. 2006లో పార్లమెంటు చేసిన అటవీ హక్కుల గుర్తింపు చట్టం పరిస్థితి కూడా అంతే.

అటవీ హక్కుల చట్టం అమలులోకి వచ్చి పది సంవత్సరాలు గడిచింది. ఇప్పటికీ "ఎక్కడ వేసిన గొంగళి అక్కడేగా వుంది". మరి, ఆదివాసీలు వ్యవస్థపై నమ్మకాన్ని కోల్పోరా అంటే ఎందుకు కోల్పోరు! ఇదే అంశాన్ని ఈ సంచికలోని "ఈ అన్యాయనానకి అంతం ఎప్పుడు" అనే వ్యాసం లోతుగా చర్చిస్తుంది.

ఒక్క చట్టాలే కాదు ఆదివాసీలకు న్యాయాన్ని అందించి రక్షణ కల్పించవలసిన వ్యవస్థలు, సంక్షేమం చూడవలసిన శాఖల పరిస్థితి కూడా అలాగే తయారయ్యింది. ఆదివాసీ ప్రాంతాలు సాధారణ పౌర న్యాయస్థానాల పరిధిలోకి రావు. అక్కడ రెవిన్యూ అధికారులే కోర్టులను నిర్వహిస్తారు. ఖర్చుతో పనిలేని ఈ కోర్టులను తీసివేసే ఆలోచనలు సాగుతున్నాయి. ఆహారాన్ని "హక్కు"గా గుర్తించే ఆహారభద్రత చట్టాన్ని తెచ్చారు. మరోవైపున బయోమెట్రిక్ గుర్తింపు, ఆధార్ గుర్తింపు, ఆన్‌లైన్‌తో అనుసంధానం పేరుతో ఇచ్చిన హక్కును లాగేస్తున్నారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను ఈ సంచిక చర్చించి, వాటి తీవ్రతను పాఠకుల ముందు వుంచే ప్రయత్నం చేస్తున్నది.

ఇందులో....


ఈ అన్యాయానికి అంతం ఎప్పుడు? ........ 1
ఏజెన్సీ కోర్టులు ........ 6
ఏదీ ఆదివాసీలకు ఆహార భద్రత ........ 10
ఉపాధి హామి పథకం కూలీలు – నిర్మాణ కార్మికులేనా? ........ 13
కౌలు రైతాంగం – వ్యవస్థాగత ఋణాలు ........ 17
ఆదివాసీ ప్రాంతాల్లో మారుతున్న పరిస్థితులు ........ 19
బాలల హక్కుల పరిరక్షణతో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన! ........ 22
వాటర్‌షెడ్ కార్యక్రమాల్లో ఆర్ట్స్ సంస్థ ........ 25
ఆదివాసీలకు ప్రత్యేక జిల్లాలు ........ 27
వార్తలు – విశేషాలు ........ 30



'మన్నెంలో...' ప్రచురింపబడే వ్యాసాల్లోని అభిప్రాయాలు ఆయా రచయితలవి మాత్రమే. పత్రిక వాటితో ఏకీభవించిందని అనుకోరాదు.






## ఈ అన్యాయానికి అంతం ఎప్పుడు?

మీరు తరతరాలుగా జీవిస్తున్న ఇంటికి ఒక బయట వ్యక్తి వచ్చి మిమ్మల్ని "ఆక్రమణదారు లేదా కబ్జాదారు" అంటే మీకు ఎలా వుంటుంది? అడవులలో జీవిస్తున్న ఆదివాసీలను బ్రిటిష్ వలస వాదులు ఇలానే అన్నారు. అడవులలో జీవిస్తున్న వారి నుండి ఆ అడవులను రక్షించడానికి అటవీ రక్షిత చట్టాలను తెచ్చారు. 1947 స్వాతంత్రం వచ్చిన తరువాత కూడా ఇదే వైఖరి కొనసాగింది. 2006లో అటవి హక్కుల చట్టాన్ని (ROFR) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టగా భారత పార్లమెంటు ఆమోదించే వరకు ఇదే పరిస్థితి కొనసాగింది.

అడవుల విషయంలో ఆదివాసీలకు చారిత్రక అన్యాయం జరిగిందని అటవి హక్కుల చట్టం ప్రకటించింది. అంటే సార్వభౌమ రాజ్య వ్యవస్థ తాను ఆదివాసీలకు చేసిన అన్యాయాన్ని గుర్తించిందని అర్థం. ఈ అన్యాయాన్ని సరిచేయడానికి అటవి హక్కుల చట్టం తెస్తున్నట్లుగా పార్లమెంటు చెప్పుకుంది. ఈ చట్టం క్రింద 2005 డిసెంబరు 13కు ముందు వరుసగా మూడు సంవత్సరాలు సాగులో వున్న ఆదివాసీలకు 10 ఎకరాలకు మించకుండా ఆ భూమిపై పట్టా హక్కులు ఇస్తారు. ఈ భూమిని వంశపారంపర్యంగా అనుభవించవచ్చు. కాని "అన్యాక్రాంతం" చేయరాదు.

అడవులపై ఆదివాసీలకు వున్న వ్యవసాయేతర అనుభవ హక్కును కూడా చట్టం గుర్తించింది. దానినే సాముదాయిక లేక సమిష్టి హక్కుగా గుర్తించడమైంది. ఒక గ్రామ సభ పరిధిలోని అటవి భూమిపై ఆ గ్రామ సభ తన ప్రజలకు వున్న వివిధ రకాల అనుభవాలను గుర్తించి వాటికి హక్కుల హోదా కల్పిస్తుంది. 75 చెట్లుకు మించి కూల్చకుండా 2.50 సెంట్లు అటవీ భూమిని మౌళిక వసతుల అభివృద్ధికి గాను ఉపయోగించుకోవచ్చును.

అటవీ భూములలో వున్న గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా మార్చుకునే వెసులుబాటును చట్టం కల్పించింది. ముందు చెప్పుకున్నట్లుగా ఆదివాసీలకు 2005 డిసెంబరు 13కు ముందు మూడు సంవత్సరాల అనుభవం వుండాలి. అదే గిరిజనులు కాని వారికి అయితే మూడు తరాలు (తరానికి 25 సం॥ల చొప్పున 75 సంవత్సరాలు, అనగా 2005-75 సం॥ = 1930 నుండి) స్వాధీన అనుభవం వుండాలి.

**అడవుల విషయంలో ఆదివాసీలకు చారిత్రక అన్యాయం జరిగిందని అటవి హక్కుల చట్టం ప్రకటించింది. అంటే సార్వభౌమ రాజ్య వ్యవస్థ తాను ఆదివాసీలకు చేసిన అన్యాయాన్ని గుర్తించిందని అర్థం. ఈ అన్యాయాన్ని సరిచేయడానికి అటవి హక్కుల చట్టం తెస్తున్నట్లుగా పార్లమెంటు చెప్పుకుంది. ఈ చట్టం క్రింద 2005 డిసెంబరు 13కు ముందు వరుసగా మూడు సంవత్సరాలు సాగులో వున్న ఆదివాసీలకు 10 ఎకరాలకు మించకుండా ఆ భూమిపై పట్టా హక్కులు ఇస్తారు.**

**నానాపాట్లు పడి బీర పాదు పెడితే, ఇల్లెక్కి ఆనపకాయ కాసిందట!**

### హక్కులు గుర్తించే దెవరు ?

రెవెన్యూ భూములకు రెవెన్యూ భూమి రికార్డులు వుంటాయి. కనుక స్వాధీన అనుభవాన్ని ఏదో విధంగా గుర్తించే వెసులుబాటు వుంటుంది. కానీ అటవీ భూమి రికార్డుల స్వభావం పూర్తిగా వేరు. అవి స్వాధీన అనుభవాన్ని ఎన్నడూ నమోదు చేయలేదు. సాగులో వున్న ఆదివాసీ దగ్గిర ఎలాంటి సాక్ష్యపత్రాలు వుండే అవకాశం లేదు. అందునా ఆదివాసీలది మౌఖిక (మాట) సంస్కృతి కనుక కాగితాలు సంపాదించడం, వాటిని భద్రపర్చడం వారికి తెలీదు. ఈ నేపథ్యంలో, హక్కుల గుర్తింపుకు సంబంధించిన ప్రాధమిక నిర్ధారణను ప్రజల చేతికే ఇచ్చింది చట్టం. ఇది పూర్తిగా కొత్త సంగతి. సాంప్రదాయ ఆలోచన ధోరణి నుండి బయటకు వచ్చి హక్కుల నిర్ధారణలో ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యాన్నికి, వారి అంగీకారానికి చట్టం అవకాశం కల్పించింది.



హక్కుల గుర్తింపుకు చట్టం మూడంచల వ్యవస్థను ఏర్పాటు చేసింది. అందులో మొదటిది గ్రామ సభ, రెండవది సబ్-డివిజనల్ స్థాయి కమిటి, మూడవది జిల్లాస్థాయి కమిటి. గ్రామ సభ స్థాయిలో గ్రామసభకు సహకరించేందుకు అటవి హక్కుల కమిటి పనిచేస్తుంది. ఇక సబ్-డివిజన్, జిల్లాస్థాయి కమిటీలలో ఆదివాసీ ప్రజా ప్రతినిధులు కూడా వుంటారు. గ్రామ సభ సిఫార్సు చేయగా, జిల్లా కమిటి హక్కుల గుర్తింపు పత్రాలు ఇస్తుంది.

### పదేళ్లు గడిచింది.

2006లోనే చట్టం వచ్చినా, వాస్తవంగా 2007 నుండి ఇది అమలులోకి వచ్చింది. అలా అయినా నేటికి పదేళ్ళు గడిచింది. ఈ పదేళ్లలో దేశంలో, రాష్ట్రంలో ఎన్నో రాజకీయ పరిణామాలు సంభవించాయి. కాంగ్రెస్ అధికారం కోల్పోయి, భారతీయ జనతా పార్టీ అధికారపీఠం ఎక్కింది. మన రాష్ట్రం రెండు రాష్ట్రాలై తెలంగాణా, ఆంధ్ర రాష్ట్రాలలో కొత్త ప్రభుత్వాలు గద్దె నెక్కాయి. ఈ నేపథ్యంలో చట్టం అమలు తీరు ఎలా వుంది? అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుభవం నుండి చూద్దాం.

### కొత్త రాష్ట్రం - హక్కుల చట్టం

2014లో 13 జిల్లాలతో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెంటనే జరిగిన మార్పు ఏమిటంటే, గిరిజన సంక్షేమశాఖను సాంఘిక సంక్షేమ శాఖలో కలపడం. రాష్ట్రంలో గిరిజన శాసన సభ్యులు వున్నప్పటికీ రాజ్యాంగపరంగా ఏర్పాటు చేయవలసిన 'గిరిజన సలహా మండలి'ని ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. మనకు అందుబాటులో వున్న సమాచారం ప్రకారం ముఖ్యమంత్రి స్థాయిలో చట్టం అమలుపై ఒక్కసారి కూడా సమీక్ష జరగలేదు.

**2014లో 13 జిల్లాలతో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెంటనే జరిగిన మార్పు ఏమిటంటే, గిరిజన సంక్షేమశాఖను సాంఘిక సంక్షేమ శాఖలో కలపడం. రాష్ట్రంలో గిరిజన శాసన సభ్యులు వున్నప్పటికీ రాజ్యాంగపరంగా ఏర్పాటు చేయవలసిన 'గిరిజన సలహా మండలి'ని ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. మనకు అందుబాటులో వున్న సమాచారం ప్రకారం ముఖ్యమంత్రి స్థాయిలో చట్టం అమలుపై ఒక్కసారి కూడా సమీక్ష జరగలేదు.**

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ వెబ్‌సైట్‌లో 2014-15, 2015-16, 2016-17 ప్రగతి నివేదికలు వుంచారు. అందులో మొదటి రెండు సంవత్సరాల నివేదికలలో అటవీ హక్కుల చట్టం అమలుపై ఎలాంటి ప్రగతి ప్రస్తావనా లేదు. ఇక 2016-17 నివేదికలో మాత్రం 1,47,600 ఎకరాలకు సంబంధించిన 1,54,838 వ్యక్తిగత క్లైయిములూ, 12,549 సాముదాయక క్లైమ్‌లు అపరిష్కృతంగా వున్నట్లు పేర్కొన్నారు. అంతేగాక 12.50 లక్షల రూపాయలను శిక్షణా కార్యక్రమాల కోసం విడుదల చేసినట్లుగా అందులో వుంది.



4-11-2015 తేదిన మన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ రూపొందించిన పత్రంలో అది క్రింది గణాంకాలను ఇచ్చింది.

| వ.సంఖ్య | క్లైయిములు | వాటి సంఖ్య | విస్తీర్ణం (ఎకరాల్లో) |
|---|---|---|---|
| 1. | వ్యక్తిగత క్లయిములు | 1,50,488 | 3,20,539 |
| 2. | పట్టాలు ఇచ్చినవి | 77,500 | 1,77,733 |
| 3. | సాముదాయక క్లయిములు | 4,410 | 6,00,540 |
| 4. | ఆమోదం పొందినవి | 1,216 | 3,84,639 |

చట్టం ఎలా అమలౌతున్నదో పై గణాంకాలు మనకు వివరిస్తున్నాయి. సాముదాయక క్లయిములు 1216కు గానూ 3 లక్షల 84 వేల ఎకరాలు ఇచ్చినట్లు చూపించారు. ఇందులో అధికశాతం జాయింట్ ఫారెస్టు మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం (JFM) ద్వారా ఏర్పాటు చేసిన వన సంరక్షణ సమితుల (VSS) పేరున ఇచ్చినవే. ఇవి చట్ట ప్రకారం చెల్లవని కేంద్ర గిరిజన సంక్షేమశాఖ స్పష్టంగా చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని రద్దు చేయలేదు.

**ఆదివాసీల విజ్ఞప్తి**

చట్టం అమలుతీరును ముఖ్యమంత్రి స్థాయిలో సమీక్షించాలని ఆదివాసీలు గట్టిగ కోరుతున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రికి తెలియజేస్తూ ఆదివాసీలు 2016 జనవరి – ఫిబ్రవరి నెలల మధ్య రాష్ట్రంలోని నాలుగు జిల్లాల నుండి 7 వేల పోస్టు కార్డులను ముఖ్యమంత్రికి వ్రాసారు. అంతేగాక ముఖ్యమంత్రి కార్యాలయంలోని అటవీ హక్కుల చట్టం అమలుతీరును తెల్పే "డేష్‌బోర్డు"ను ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. ఒక సీనియరు ఐ.ఎ.ఎస్. అధికారిని "ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ" (OSD) గా నియమించాలని కూడా వారు కోరుతున్నారు.

**రాష్ట్ర సదస్సు**

జూన్ 12, సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రాష్ట్ర నూతన రాజధాని విజయవాడలోని రాఘవయ్య పార్కు వద్దగల మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్రంలో అటవీ హక్కుల చట్టం అమలులో ఎదురౌతున్న సమస్యలను చర్చించేందుకు ఆదివాసీ ప్రజా సంఘాలు, మేథావులతో ఒక రాష్ట్ర సదస్సు జరిగింది.

ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నాట్వాన్ సంఘం, స్వరాజ్ అభియాన్, రైతు స్వరాజ్య వేదిక, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంఘాల సమాఖ్య మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్లు మరియు ఆదివాసీ గ్రామాల నుండి సుమారుగా 450 మంది సభ్యులు హాజరయ్యారు.



సదస్సులో పాల్గొన్న పలువురు వక్తలు చట్టం అమలు తీరుపై తమ పూర్తి అసంతృప్తిని తెలియజేసారు. ఆదివాసీ సంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షుడు ఆరిక కృష్ణారావు, కొత్త రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు

సాముదాయక క్లయిములు 1216కు గానూ 3 లక్షల 84 వేల ఎకరాలు ఇచ్చినట్లు చూపించారు. ఇందులో అధికశాతం జాయింట్ ఫారెస్టు మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా ఏర్పాటు చేసిన వన సంరక్షణ సమితుల పేరున ఇచ్చినవే. ఇవి చట్ట ప్రకారం చెల్లవని కేంద్ర గిరిజన సంక్షేమశాఖ స్పష్టంగా చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని రద్దు చేయలేదు.

చట్టం అమలుతీరును ముఖ్యమంత్రి స్థాయిలో సమీక్షించాలని ఆదివాసీలు గట్టిగ కోరుతున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రికి తెలియజేస్తూ ఆదివాసీలు 2016 జనవరి – ఫిబ్రవరి నెలల మధ్య రాష్ట్రంలోని నాలుగు జిల్లాల నుండి 7 వేల పోస్టు కార్డులను ముఖ్యమంత్రికి వ్రాసారు. అంతేగాక ముఖ్యమంత్రి కార్యాలయంలోని అటవీ హక్కుల చట్టం అమలుతీరును తెల్పే "డేష్‌బోర్డు"ను ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

**ఎండని, పండని పుష్పాలు? (సూర్య చంద్రులు)**

గడుస్తున్నా, అటవీ హక్కుల చట్టం అమలుపై ఎటువంటి ప్రగతి లేకపోవడం, ఆదివాసీలు పెడుతున్న క్లైమ్స్‌లో 60 శాతానికి పైగా క్లయిములను తిరస్కరిస్తూ, కనీసం ఎందుకు తిరస్కరిస్తున్నారో కూడా చెప్పకపోవడం, అలాగే చట్టం అమలును ముఖ్యమంత్రి సమీక్షించాలని ఆదివాసీలు 2016 జనవరి మరియు ఫిబ్రవరి నెలల మధ్య ఏడు వేల పోస్టుకార్డులు సి.ఎం.కు వ్రాసినా, స్పందనలేకపోవడం వంటి అంశాలపై విచారకరం వ్యక్తం చేసారు.

రాష్ట్రపతి అవార్డు గ్రహీత శ్రీమతి మంచాల పారమ్మ మాట్లాడుతూ సబ్-డివిజనల్, జిల్లా కమిటీలు ప్రతి మూడు నెలలకొకసారి సమీక్ష జరపాలని అలాగే ప్రతి నెల నివేదికలు పంపాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇవేమీ జరగటం లేదని ఆవేదన చెందారు.

ఒక ఆదివాసీ కుటుంబం చట్ట ప్రకారం పది ఎకరాలకు మించకుండా అటవీ భూమిపై పట్టాలు పొందే హక్కును కలిగివున్నప్పటికీ ఎకరాకు మించి ఏ ఒక్కరికీ పట్టాలు ఇవ్వటం లేదని, చాలా చోట్ల భూమి సెంటులలో ఇచ్చిన సందర్భం కూడా ఉన్నదని, ఆదివాసీ ప్రాంతంలో కొద్ది సెంట్లలో వ్యవసాయం చేయడం అంటే ఎంత హాస్యాస్పదమైన విషయమో అధికారులు కనీసంగానైనా ఆలోచించడం లేదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ (ఎ.పి.వి.వి.యు) పాడేరు డివిజన్ ప్రతినిధి సీదరి శ్రీను అన్నారు.

విలీన మండలాల నుండి వచ్చిన నాట్వాన్ సంఘం ప్రతినిధి పాయం జ్యోతి, పోలవరం ప్రాజెక్ట్‌లో పదివేల ఎకరాల అటవీ భూమి ముంపునకు గురవుతుందని, ఇందులో కొండ రెడ్లు, కోయ ఆదివాసీలు తరతరాలుగా సాగు అనుభవంలో ఉన్నారు. వీరికి అటవీ హక్కుల చట్టం కింద ఎలాంటి పట్టాలు ఇవ్వటం లేదు సరికదా, ఈ భూములలో ఎలాంటి క్లైమ్స్ రాలేదని స్థానిక అధికారులు కేంద్రానికి తప్పుడు నివేదికలు ఇచ్చారని వాపోయారు.

రైతు స్వరాజ్య వేదిక కో-కన్వీనర్ అజయ్ కుమార్ అటవీ హక్కుల చట్టం అమలుపై గిరిజన సంక్షేమ శాఖ నోడల్ ఏజన్సీగా ఉన్నదని, కానీ ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన సంక్షేమ శాఖను తీసుకువెళ్ళి సాంఘిక సంక్షేమ శాఖలో విలీనం చేయటంతో వీరి సమస్యలపై ఆ శాఖ దృష్టి పెట్టటం లేదని ఆరోపించారు. ఎఫ్.ఆర్.ఎ. అమలుపై ముఖ్యమంత్రి స్థాయిలో చొరవ తీసుకుంటే తప్పా ఆదివాసీలకు చట్టం ఇచ్చిన ఫలాలు ఏవీ అందేలా లేవని అన్నారు.

తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ప్రొ॥ కోదండరాంగారు "ఆదివాసీలకు అడవి, భూమే జీవనాధారం. ఈ అడవిపై, అటవీ భూమిపై హక్కులు కల్పించడం తక్షణం జరగాలి, ఆదివాసీ ప్రాంతాలకు, ప్రజలకు ప్రత్యేక అధికారాలు కల్పించేలా గవర్నర్లకు పూర్తి అధికారాలిస్తూ రాజ్యాంగంలోనే షెడ్యూల్ 5ను చేర్చారు, కానీ ప్రభుత్వాలు మాత్రం 5వ షెడ్యూల్‌నే రద్దు చేయాలనే ప్రయత్నాలు కొనసాగిస్తూ, చర్చలను లేవనెత్తుతున్నాయి. నిజానికి ఆదివాసీల కోసం గవర్నర్లు ఎప్పుడూ తమ అధికారాలను ఉపయోగించలేదు. బి.డి. శర్మ, ఎస్.ఆర్. శంకరన్ లాంటి నిజాయితీ కలిగిన అధికారులు ఆదివాసీల పక్షాన నిలబడటం వల్లనే ఆదివాసీలకు ఈ మాత్రం చట్టాలు, హక్కులైనా ఏర్పడ్డాయి. భూములపై హక్కులను కల్పించటానికి నేడు ప్రభుత్వం సిద్ధంగా లేదు కానీ, ప్రాజెక్టుల పేరుతో భూములను లాక్కోడానికి మాత్రం సిద్ధపడుతుంది. ఇటువంటి పరిస్థితిలో ఆదివాసీలు "మా ఊళ్ళో మా రాజ్యం" నినాదాన్ని గట్టిగా వినిపించాలి. వివిధ అటవీ ప్రాంతాలలో గల సంఘాలు ఐక్య ఉద్యమాలను నిర్మించాలి. వనరులపై హక్కులను, మన



**ఆదివాసీల కోసం గవర్నర్లు ఎప్పుడూ తమ అధికారాలను ఉపయోగించలేదు. బి.డి. శర్మ, ఎస్.ఆర్. శంకరన్ లాంటి నిజాయితీ కలిగిన అధికారులు ఆదివాసీల పక్షాన నిలబడటం వల్లనే ఆదివాసీలకు ఈ మాత్రం చట్టాలు, హక్కులైనా ఏర్పడ్డాయి. భూములపై హక్కులను కల్పించటానికి నేడు ప్రభుత్వం సిద్ధంగా లేదు కానీ, ప్రాజెక్టుల పేరుతో భూములను లాక్కోడానికి మాత్రం సిద్ధపడుతుంది ప్రొ. కోదండరాం అన్నారు.**



సంస్కృతిని కాపాడుకోవడానికి ఇది చాలా అవసరం. తెలంగాణ ప్రజలు మీకు అండగా నిలబడి ఉన్నారు. మేము మీ ఉద్యమాలకు సంఘీభావంగా ఉంటాం. హైదరాబాద్, ఢిల్లీ ఏ స్థాయిలో మీకు ఏ సహకారం అవసరమైనా మేము సర్వదా సిద్ధంగా ఉంటాం" అని హామి ఇచ్చారు.

గ్రీన్ నోబెల్ గ్రహీత ప్రఫుల్ల సమాంతర గారు మాట్లాడుతూ "2006లో ఎఫ్.ఆర్.ఏ. చట్టాన్ని అన్ని పార్టీలు కలసి తీసుకువచ్చినా, కేంద్రంలో అధికారంలో ఉన్న బి.జె.పి.కి కానీ, రాష్ట్రంలో ఉన్న టి.డి.పి.కి కానీ, అలాగే కాంగ్రెస్ లాంటీ పార్టీలు గానీ గత పది సంవత్సరాలలో చట్టం అమలు పట్ల చిత్తశుద్ధి చూపలేదు. 'కాంప' (CAMPA) చట్టం, ఎఫ్.ఆర్.ఏ. (FRA) చట్టానికి, రాజ్యాంగానికి వ్యతిరేకం. దీని ద్వారా అటవీ శాఖకు మళ్ళీ దొడ్డి దారిన స్థానం కల్పించి, గ్రామసభ హక్కులను లాగేసుకుంటున్నారు. నియమగిరి కేసు సందర్భంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు, పోలవరంలో కూడా నిజానికి దేశంలోని ప్రతి ఆదివాసీ ప్రాంతంలోనూ అమలు కావాలి. ఆదివాసీలు శాంతియుతంగా పోరాటం చేస్తున్నా మావోయిస్టులని, అభివృద్ధి వ్యతిరేకలని అంటున్నారు. కానీ ఆదివాసులే అసలు దేశభక్తులు. భూములను, నదులను, అడవులను కాపాడుతున్నారు. దేశంలో ఆదివాసులపైన, రైతులపైన పెద్ద ఎత్తున దాడి జరుగుతుంది. మన వనరులు, మన ఊర్లు, మన రాజ్యాంగాన్ని మనం కాపాడుకోవటానికి దేశం మొత్తం మీద ఆదివాసీలంతా కలసి ప్రజా ఉద్యమాలతో ఐక్యంగా ముందుకు వెళ్ళాలి. నర్మదా లోయలో మోడీ ప్రభుత్వం భారీగా 25 లక్షల మంది ప్రజలను ముంచటానికి పూనుకుంది. అక్కడ నిర్వాసితులకు మనం సంఘీభావాన్ని తెలపాలి" అని కోరారు.

సి.పి.ఎం. పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు గారు సాగుదార్లు తాము నిజంగా సాగుచేసుకొంటున్న విస్తీర్ణం కంటే తక్కు విస్తీర్ణానికి పట్టాలిస్తూ అటవీ హక్కుల చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని అన్నారు.

సభ ముగిసిన తరువాత మధ్యాహ్నం 3 గం॥ల నుండి 4 గం॥ల వరకూ దాదాపు గంటకు పైగా విజయవాడ పురవీధుల్లో సుమారుగా 450 మంది ఆదివాసీలు, కార్యకర్తలు సంప్రదాయ గిరిజన నృత్య సంగీతాల మధ్య ప్లే కార్డులపై తమ డిమాండ్లను ప్రదర్శిస్తూ, అటవీ హక్కుల చట్టం అమలుకు నినాదాలు చేస్తూ ఊరేగింపు జరిపారు. ఇలా సుదీర్ఘ ప్రాంతాల నుండి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి, రాజధానికి వచ్చి తమ గొంతు వినిపించడానికి ఆదివాసీలు చేసిన ప్రయత్నాన్ని అధికార యంత్రాంగంలాగే తెలుగు మీడియా కూడా అంతగా పట్టించుకోకపోవడం నిజంగా విచారించదగిన అంశము.



గ్రీన్ నోబెల్ గ్రహీత ప్రఫుల్ల సమాంతర గారు మాట్లాడుతూ "2006లో ఎఫ్.ఆర్.ఏ. చట్టాన్ని అన్ని పార్టీలు కలసి తీసుకువచ్చినా, కేంద్రంలో అధికారంలో ఉన్న బి.జె.పి.కి కానీ, రాష్ట్రంలో ఉన్న టి.డి.పి.కి కానీ, అలాగే కాంగ్రెస్ లాంటీ పార్టీలు గానీ గత పది సంవత్సరాలలో చట్టం అమలు పట్ల చిత్తశుద్ధి చూపలేదు. 'కాంప' చట్టం, ఎఫ్.ఆర్.ఏ. చట్టానికి, రాజ్యాంగానికి వ్యతిరేకం. దీని ద్వారా అటవీ శాఖకు మళ్ళీ దొడ్డి దారిన స్థానం కల్పించి, గ్రామసభ హక్కులను లాగేసుకుంటున్నారు అన్నారు.



అభినందనలతో
**పి.ఎస్. అజయ్ కుమార్**, రాష్ట్ర కో-కన్వీనరు
రైతు స్వరాజ్యవేదిక &
స్వరాజ్ అభియాన్ ఏ.పి.

**నాయనకు పెండ్లి సంబరము, అమ్మకు సవతి సంకటము**







# ఏజెన్సీ కోర్టులు

నల్సార్ లా విశ్వవిద్యాలయం మరియు విదేశీ ఎన్.జి.ఒ. 'లెండిసా' సంయుక్తంగా "గిరిజన భూమి పాలన" అనే అంశంపై నిర్వహిస్తున్న చర్చలలో ఏజన్సీ న్యాయ వ్యవస్థ స్థానంలో జ్యూడీషియల్ కోర్టులు ఏర్పాటుకు సంబంధించిన అంశాన్ని చర్చల్లోకి తేవడం ఆదివాసీలను కలవరపెడుతున్నది. భూమి చట్టాల పునఃపరిశీలన విషయంలో లెండిసా, నల్సార్ లా విశ్వవిద్యాలయం తెలంగాణా ప్రభుత్వానికి సాంకేతిక సహకారం అందజేస్తున్నాయి. అందులో భాగంగా గిరిజన ప్రాంతాల్లో భూమి పాలన అనే అంశంపై ఇటీవల జరిగిన సదస్సుకు తెలంగాణా గిరిజన సంక్షేమశాఖ మంత్రి కూడా హాజరవ్వడంతో ఏజన్సీ కోర్టులపై చర్చ ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో కూడా ఇదే చర్చ సదస్సులో రావడంతో గిరిజన వర్గాలలో పలు అనుమానాలకు దారితీసింది. ఆదివాసీ భూమి పరిరక్షణ నిబంధనలు 1/70 అమలును వ్యతిరేకిస్తూ గిరిజనేతర్లు అనేక విధాలుగా తెలంగాణా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. గిరిజనులకు అందుబాటులో ఉన్న రెవిన్యూ న్యాయవ్యవస్థను రద్దుచేసి, జ్యూడీషియల్ కోర్టులు ఏర్పాటు చేయడం వల్ల గిరిజనుల భూమి పరాయీకరణ మరింతగా పెరిగే అవకాశం వుంది. కాగితాల రాతలే ప్రామాణికంగా చూసే జ్యూడిషియల్ న్యాయ వ్యవస్థ గిరిజనేతర్లు తమ ఆధీనంలో అక్రమంగా కొనసాగుతున్న భూములను చట్టబద్ధం చేసుకోవడానికి ఎంతో ఉపకరిస్తుంది. సివిల్ తగాదాల పరిష్కారం కోసం రెవిన్యూ అధికార్లకే జ్యూడీషియల్ అధికారాలు బ్రిటీష్ హయాంలో తీసుకురాబడిన షెడ్యూల్డు చట్టం 1874 కింద రూపొందించిన ఏజన్సీ నియమాలు 1924 కల్పించాయి. ఈ నియమాలు తెలంగాణా ప్రాంతంలో 1-12-1963 నుంచి అమలులోకి వచ్చాయి. ప్రస్తుత న్యాయవ్యవస్థ స్థానంలో జ్యూడీషియల్ కోర్టులు ఏర్పాటు ఆలోచన లేదా చర్చ 2012లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధం.

గిరిజనులకు అందుబాటులో ఉన్న రెవిన్యూ న్యాయవ్యవస్థను రద్దుచేసి, జ్యూడీషియల్ కోర్టులు ఏర్పాటు చేయడం వల్ల గిరిజనుల భూమి పరాయీకరణ మరింతగా పెరిగే అవకాశం వుంది. కాగితాల రాతలే ప్రామాణికంగా చూసే జ్యూడిషియల్ న్యాయ వ్యవస్థ గిరిజనేతర్లు తమ ఆధీనంలో అక్రమంగా కొనసాగుతున్న భూములను చట్టబద్ధం చేసుకోవడానికి ఎంతో ఉపకరిస్తుంది.

### ఏజెన్సీ కోర్టుల ప్రాధాన్యత

కక్షిదారుని వాదనలు వినకుండా తన పరోక్షంలో న్యాయనిర్ణయం చేయరాదనేది సహజ న్యాయ సూత్రం. న్యాయనిర్ణయాలు తీసుకొనే ముందు ఇరుపక్షాల వాదనలు తప్పక వినాలనేది మౌళిక సూత్రం. అయితే తమ వాదనను వినిపించుకోవడానికి కేవలం భౌతికంగా హాజరుకు అవకాశం కల్పించడమనే అర్థం ఎంత మాత్రం కాదు. ముఖ్యంగా ఆదివాసీలు కక్షిదార్లుగా ఉండే కేసుల్లో న్యాయస్థానం ముందు తగు సాక్ష్యాలను ప్రవేశపెట్టి తమ వాదనలను వినిపించుకోలేరు. వారి అసాధారణ జీవన విధానం, అమాయకత్వం, బాహాటంగా మాట్లాడడానికి ఉండే సహజసిద్ధమైన బిడియమే ఇందుకు కారణం. ఈ విధంగా మాట్లాడే

అలవాటు, నేర్పు వారికి ఏమాత్రం ఉండవు. గిరిజన ప్రాంతాల్లో చాలావరకూ స్థిరాస్థి లేదా ద్రవ్య సంబంధ మారకాలన్నీ మౌఖికంగానే జరుగుతాయి. కాగిత పూర్వక సాక్ష్యాలు అనేవి గిరిజన సంప్రదాయాలు, జీవన విధానానికి పూర్తిగా విరుద్ధం. అయితే న్యాయ నిర్ణయ ప్రక్రియలో అవే కీలకం. కాబట్టి కేవలం వ్రాతపూర్వకమైన సాక్ష్యాధారాలు (డాక్యుమెంట్లు) పైనే ఆధారపడి చేయబడే న్యాయనిర్ణయాలు అమాయకపు గిరిజనులకు తీరని నష్టం కలిగిస్తాయి. గిరిజన మరియు గిరిజనేతర్ల కేసుల్లో గిరిజనేతర్లు అధిక సొమ్ముతో ప్రతిభావంతులైన లాయర్లను ఏర్పాటు చేసుకోగలుగుతారు. వారితో ధీటుగా గిరిజనులు లాయర్లను ఏర్పాటు చేసుకోలేరు.

అందువల్ల ప్రస్తుతం కొనసాగుతున్న ఏజన్సీ ప్రాంత న్యాయవ్యవస్థ చాలావరకూ సముచితమైనది. గిరజనాభివృద్ధి, రెవిన్యూ శాఖ అధికార్లకు అప్పగించబడిన న్యాయపరమైన విధులతో పాటు ఇతర బాధ్యతల కారణంగా వ్యక్తిగతంగా గిరిజనులతో వీరు ఎంతో పరిచయం కలిగి వుంటారు. పూర్వం నుండి గిరిజనులు ఆచరిస్తూ వస్తున్న ఆచారాలు, అలవాట్లు మరియు వేరే వేరు తెగలకు చెందిన ఆదివాసీల మధ్య, అలాగే ఏజెన్సీలో మారుమూల, లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రత్యేక పరిస్థితులు ఇవన్నీ వీరికి బాగా తెలుసు. ఎందుకంటే గిరిజనాభివృద్ధికి రెవిన్యూ అధికార్లకు అప్పగింపబడిన భూమి తగాదాల పరిష్కారం, వ్యవసాయ భూములు కేటాయింపు, శాంతి భద్రతల సంరక్షణ, సాధారణ పరిపాలన, వివిధ అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ వంటి అనేక విధుల నిర్వహణలో భాగంగా వీరు నిరంతరం ఆయా గ్రామాల్లో తిరుగుతూ, కర్తవ్య నిబద్ధులై ఉండడం వల్ల గిరిజనులతో మమేకమైపోయి, వారి ఆచార సంప్రదాయాలను, బలమైన విశ్వాసాలను, మూఢనమ్మకాలను స్వయంగా ఎంతో దగ్గరగా చూడగలిగే అవకాశం వీరికి ఉంటుంది. కాగితాలపై ఉన్న రాతలు, లేదా తప్పుడు రాతలు సైతం నిజనిర్ధారణ చేయగల అవకాశం ఉంటుంది. ఆదివాసీలకు సంబంధించిన ప్రత్యక్ష పరిజ్ఞానం, న్యాయ సంబంధమైన నిర్ణయాలు తీసుకొనేటప్పుడు ఎంతో ఉపయోగపడుతుంది. కేవలం ఇరుపక్షాల మౌఖిక వాదనలను వినడం ద్వారానే కాకుండా, ఆ వివాదానికి దారితీసిన ఇతర అంతర్గత కారణాలను సైతం అన్వేషించి పరిపాలనాధికార్లు అర్థం చేసుకోగలుగుతారు. భూమి స్వాధీనంలో లేని గిరిజనేతర్లు పేర పట్టాలు, అడంగల్ ఉంటాయి. వాస్తవంగా ఆ భూమి మరొక గిరిజనుని సాగుబడిలో ఉంటుంది. అటువంటి సందర్భాల్లో ఆ భూమి ఎవరి స్వాధీనంలో వుందన్న ప్రత్యక్ష పరిజ్ఞానం ఈ రెవిన్యూ సిబ్బందికీ ఉంటుంది. కాగితాల ఆధారంగా కోర్టులలో దాఖలు చేసే దావాల్లో స్వాధీనంలో లేని భూమి విషయంలో ఇంజక్షన్ కోర్టు ఉత్తర్వులు తీసుకునే అవకాశం ఉండదు.

క్షేత్రస్థాయి తనిఖీ నివేదికల ఆధారంగా వాస్తవంగా భూమిని సాగుచేసుకొంటున్న ఆదివాసీలకు న్యాయం చేయగలుగుతారు, అవసరమైతే ఏజన్సీ న్యాయాధికార్లకు క్షేత్రస్థాయిలో సహాయక యంత్రాంగం ఉంటుంది కనుక దాని ద్వారా నిజనిర్ధారణ జరిపి, వాస్తవిక పరిస్థితిని తెలుసుకోవచ్చు. షెడ్యూల్డు ప్రాంతాల్లో ఆదివాసీ, ఆదివాసేతరుల మధ్య భూమి తగాదాల పరిష్కారంలో ఇది ఎంతగానో ఉపకరిస్తుంది. అవసరం అనుకుంటే ఎటువంటి పిటీషన్లు దాఖలు చేయకుండానే ఏజెన్సీ కోర్టులు తమ క్షేత్రస్థాయి సిబ్బందిని సంబంధిత భూమి రికార్డులను కోర్టుకు సమర్పించమని ఆదేశించగలుగుతాయి. వాస్తవానికి సివిల్ దావాలలో ఆదివాసీలు రికార్డులు సంపాదించి, తమకు అనుకూలంగా సాక్ష్యాలను న్యాయస్థానంలో సమర్పించగలగడం ఎంత మాత్రం సాధ్యమయ్యే పనికాదు. అందుకు వారి పేదరికం, నిరక్షరాస్యత, అమాయకత్వం, రెవిన్యూ కార్యాలయాలు తమ ఆవాసాల నుండి ఎంతో దూరంలో ఉండడం, అందుబాటు వ్యవహారిక జ్ఞానం లేకపోవడం ఇలా ఎన్నో కారణాలు.



కాగిత పూర్వక సాక్ష్యాలు అనేవి గిరిజన సంప్రదాయాలు, జీవన విధానానికి పూర్తిగా విరుద్ధం. అయితే న్యాయ నిర్ణయ ప్రక్రియలో అవే కీలకం. కాబట్టి కేవలం వ్రాతపూర్వకమైన సాక్ష్యాధారాలు (డాక్యుమెంట్లు) పైనే ఆధారపడి చేయబడే న్యాయనిర్ణయాలు అమాయకపు గిరిజనులకు తీరని నష్టం కలిగిస్తాయి.

అవసరం అనుకుంటే ఎటువంటి పిటీషన్లు దాఖలు చేయకుండానే ఏజెన్సీ కోర్టులు తమ క్షేత్రస్థాయి సిబ్బందిని సంబంధిత భూమి రికార్డులను కోర్టుకు సమర్పించమని ఆదేశించగలుగుతాయి. వాస్తవానికి సివిల్ దావాలలో ఆదివాసీలు రికార్డులు సమర్పించలేరు.

**ఐదుగురు పట్టంగా, ముప్పయి ఇద్దరు రుబ్బంగా, ఒకడు తొయ్యంగా, గుండు వెళ్ళి గుడాపతిలో పడింది? (అన్నము)**

ఆదివాసీ గ్రామాలు చాలావరకూ ప్రధాన రహదారికి బాగా దూరంగా ఒకదానికొకటి సంబంధం లేకుండా విసిరేసినట్లు ఉంటాయి. ఒక్కొక్క మండల ప్రాదేశిక పరిధి దాదాపు 100 కి.మీలకు పైబడి ఉంటుంది. ఇక్కడ ఏ విధమైన రవాణా సదుపాయాలు ఉండవు. చాలాసార్లు వీరు కాలినడకన కొండలు ఎక్కి వెళుతుంటారు. కొన్ని గ్రామాల ప్రజలైతే ఎన్నో కొండలు, వాగులు దాటి ఈ న్యాయస్థాన కేంద్రాలను చేరుకోవలసి ఉంటుంది. అందువల్ల అవసరమనుకొంటే ఈ ఏజెన్సీ కోర్టు అధికారులు గిరిజనులకు అందుబాటులో ఉండే విధంగా ఆయా గ్రామాల్లో క్యాంపు కోర్టులు పెట్టి సంచార న్యాయవిచారణలను నిర్వహిస్తుంటారు. గ్రామ పరిస్థితులరీత్యా కక్షిదార్లు రాలేకపోయినా, వారి తరుపున లాయర్ లేకపోయినా కేసులు వాయిదా వేస్తారు.

ఆదివాసీ గ్రామాలు చాలావరకూ ప్రధాన రహదారికి బాగా దూరంగా ఒకదానికొకటి సంబంధం లేకుండా విసిరేసినట్లు ఉంటాయి. ఒక్కొక్క మండల ప్రాదేశిక పరిధి దాదాపు 100 కి.మీలకు పైబడి ఉంటుంది. ఇక్కడ ఏ విధమైన రవాణా సదుపాయాలు ఉండవు. చాలాసార్లు వీరు కాలినడకన కొండలు ఎక్కి వెళుతుంటారు.

**ఏజెన్సీ న్యాయ నియమాలు**

ఏజెన్సీకి ప్రత్యేక న్యాయ విభాగం లేదు. రెవిన్యూ శాఖాధికారుల పరిధిలోనే న్యాయ విభాగము ఉంది. సివిల్ తగాదాల విషయంలో మూడంచెలుగా, రెవిన్యూ అధికారులచే కోర్టులు నిర్వహించబడతాయి. సివిల్ కేసులు విచారణా పద్ధతిని 1924 నాటి ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ నియమాలలో పొందుపర్చబడ్డాయి. ఈ ఏజెన్సీ కోర్టులే అన్ని విధాలా సివిల్ కోర్టులకు ప్రత్యామ్నాయం. ఏజెన్సీ మున్సిఫ్ (కోర్టు)గా వ్యవహరించే తహసిల్‌దార్‌కు రూ. 500/- విలువకు మించని స్థిర, చర ఆస్థులకు సంబంధించి అన్నిరకాల వివాదాలు విచారణ చేసే అధికారం ఉంటుంది. అలాగే రూ. 500/- నుండి రూ. 5000/- వరకూ దావా విలువ ఉన్న కేసులు సబ్‌కలెక్టర్‌కు, రూ. 5000/- మించి విలువ కలిగిన వివాదాలన్నిటినీ పరిష్కరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వ ఏజెంటుగా వ్యవహరించే జిల్లా కలెక్టర్‌కు మాత్రమే ఉంటుంది. అంతే కాకుండా, సివిల్ పరిపాలనకు సంబంధించి అమలవుతున్న ఏజెన్సీ నియమాలు తగినంత స్పష్టతతో పాటు ఏజెన్సీ ప్రజలకు న్యాయాన్ని అందించడంలో పెద్దగా ఆటంకాలు లేవు. వాస్తవానికి సివిల్ ప్రోసీజర్ కోడ్ (సి.పి.పి.) లోని నియమావళితో పోలిస్తే, ఏ.పి. ఏజెన్సీ రూల్స్ నియమాకాలు ఎంతో సరళతరమైనవి. అయితే ప్రస్తుత కాలమాన పరిస్థితులరీత్యా న్యాయపరిపాలన విచరణా పరిధి మరియు దావా విలువల ఆధారంగా దాఖలయ్యే కేసుల విషయంలో విస్తృతం చేయాల్సి ఉంది.

సివిల్ పరిపాలనకు సంబంధించి అమలవుతున్న ఏజెన్సీ నియమాలు తగినంత స్పష్టతతో పాటు ఏజెన్సీ ప్రజలకు న్యాయాన్ని అందించడంలో పెద్దగా ఆటంకాలు లేవు. వాస్తవానికి సివిల్ ప్రోసీజర్ కోడ్ (సి.పి.పి.) లోని నియమావళితో పోలిస్తే, ఏ.పి. ఏజెన్సీ రూల్స్ నియమాకాలు ఎంతో సరళతరమైనవి.

షెడ్యూల్డ్ ప్రాంతాలకు సివిల్ కోర్టుల ఏర్పాటు మినహాయింపుకు తీసుకొనే ప్రభుత్వ అధికారం న్యాయపరమైన అంశాలు సైతం సుప్రీంకోర్టు పరిశీలించింది. షెడ్యూల్డ్ ప్రాంత మరియు గిరిజన ప్రాంతాల పరిపాలనకు సంబంధించి నియమాలు రాజ్యాంగంలో ఉన్నాయని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఉదాహరణకు నాగాలాండ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు రతన్‌సింగ్ మధ్య (1966) నడచిన వివాదంలో భారత రాజ్యాంగ నిబంధన ఆర్టికల్ 244 కింద గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగించి జ్యూడీషియల్ కోర్టుల ఏర్పాటు షెడ్యూల్డ్ ప్రాంతాలను మినహాయించే అధికారం ఉంటుందని పేర్కొంది. ఈ సందర్భంగానే సుప్రీంకోర్టు కొన్ని విలువైన, న్యాయపరమైన అంశాలను ప్రస్తావిస్తూ గిరిజన ప్రాంత ప్రత్యేక శాసనాలు మరియు నియమ నిబంధనలు ఆవశ్యకతను గట్టిగా సమర్ధించింది.

షెడ్యూలు జిల్లాల ట్టం 1874 కింద గల వెనుకబడివున్న ప్రాంతాలలో ప్రభుత్వ ఆధీనంలో గల అధికార్లకే న్యాయాధికారాలు కల్పిస్తూ జ్యుడిషియల్ కోర్టుల ఏర్పాటు మినహాయింపు చేయడం సుప్రీంకోర్టు సమర్ధించింది.

సివిల్ ప్రోసీజర్ కోడ్ (సి.పి.సి.) అమలు అంశానికి సంబంధించిన (గురుమాయుమ్ సభిగోపాల్ శర్మ మరియు కె.ఓంగి అనిసిజాదేవి - 1961) కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సి.పి.సి. నియమాలు లిఖితపూర్వక అర్ధాన్ని యధాతదంగా కాకుండా భిన్నమైన అర్ధాన్ని పరిగణలోనికి తీసుకుంది.



సివిల్ మరియు క్రిమినల్ కోర్టులు గిరిజన ప్రాంతాల్లో ఎందుకు మినహాయింపబడ్డాయో సుప్రీంకోర్టు ప్రస్తావిస్తూ, "షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు, నిరాడంబరత ప్రాతిపదికన రూపొందించబడ్డాయి. ఒక సంక్లిష్టమైన శిక్షాస్మృతి (కోడ్) యొక్క సూక్ష్మమైన సాంకేతిక అంశాలపై ఎంతో వెనుకబడిన ప్రాంతాలకు చెందిన అమాయకపు ప్రజలు స్పష్టమైన అవగాహనను కలిగి వుండాలని భావించలేము. కఠినతరమైన న్యాయ సూత్రాలలోని సాంకేతిక అంశాల మూలంగా వారు ఏమాత్రం నిర్బంధింపబడకుండా, తమ వాదన (డిఫెన్స్)ను వినిపించుకోగలగడం ఇక్కడ చాలా ముఖ్యం. ఈ నేర శిక్షాస్మృతిని ఈ ప్రాంత ప్రజలు పూర్తిగా అర్థం చేసుకోవడానికి ఎంతో కష్టం, గత శతాబ్ధకాలంగా ఇది ఈ ప్రాంతం నుండి మినహాయింపబడుతుండడానికి ఇదే ముఖ్య కారణం" అని పేర్కొంది. వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు న్యాయాన్ని అందించడంలో దోహదపడుతుందన్న ఉద్దేశ్యంతో మాత్రమే ఈ సాంకేతికపరమైన అంశాలను ప్రక్కన పెట్టడం అనేది జరుగుతుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

సుప్రీంకోర్టు రామ్ కిర్పాల్ మరియు బీహార్ రాష్ట్ర ప్రభుత్వం మధ్య 1969లో నడిచిన కేసులో భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ క్రింద గవర్నర్‌కు గల శాసనాధికారాల రాజ్యాంగ బద్ధతను పేర్కొంటూ షెడ్యూలు ప్రాంతాలకు చట్టాలు మినహాయింపు లేదా నియంత్రణ చేసే అధికారం గవర్నర్‌కు ఉంటుందని పేర్కొంది. అటువంటి రాజ్యాంగ అధికారాలనే వినియోగిస్తూ జ్యూడీషియల్ కోర్టుల ఏర్పాటుకు ఉపకరించే ఎ.పి. సివిల్ కోర్టుల చట్టం (1972) అమలు ఆంధ్రప్రదేశ్‌లోని షెడ్యూలు ప్రాంతాలకు మినహాయిస్తూ రాష్ట్ర గవర్నర్ నోటిఫికేషన్ ఇచ్చారు. అందువల్లనే ప్రస్తుతం ఏజన్సీ ప్రాంతాల్లో రెవిన్యూ అధికార్ల న్యాయ పాలన కొనసాగింపుకు అవకాశం ఏర్పడింది. అయితే ఏజెన్సీ న్యాయవ్యవస్థ స్థానంలో జ్యూడిషియల్ కోర్టులు ఏర్పాటుచేయాలని గిరిజన ప్రాంతాల్లో ఫైనాన్స్ సంస్థలు సుప్రీంకోర్టులో కేసులలో (సివిల్ అప్పీలు నెం. 5030-5036/2004) బలంగా వాదించాయి. అయితే ప్రస్తుతం కొనసాగుతున్న రెవిన్యూ న్యాయాధికార్ల పాలనే గిరిజనులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తీర్మానిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏర్పాటైన హై పవర్ కమిటీ ఒక నివేదికను సుప్రీంకోర్టుకు అందజేసింది. విచారణ అనంతరం ఏజెన్సీ న్యాయవ్యవస్థ కొనసాగించాలని సుప్రీంకోర్టు 2012లో తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో లెండిసా, నల్సార్ లా విశ్వవిద్యాలయం భూమి పరిపాలన విషయంపై జరిగిన సదస్సులో ఏజెన్సీ న్యాయవ్యవస్థపై వక్తలు తీసుకువచ్చిన చర్చలు ఆదివాసీలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. కాగా కీలక నిర్వాహకుడు ఎమ్. సునీల్‌కుమార్ ఈ వ్యాసకర్తతో మాట్లాడుతూ ప్రస్తుత ఏజెన్సీ న్యాయ వ్యవస్థ స్థానంలో జ్యూడిషియల్ కోర్టులు ఏర్పాటుకు ప్రభుత్వానికి ఎటువంటి ప్రతిపాదనలు లేదా సిఫార్సులు చేయలేదని పేర్కొన్నారు. ఏజెన్సీ న్యాయవ్యవస్థపై వచ్చిన చర్చ ఏ రూపంలో ఉన్నప్పటికీ ఎవరి ప్రేరణతో చర్చ వచ్చినప్పటికీ గిరిజనుల ప్రయోజనాలకు భిన్నంగా ఉండే న్యాయవ్యవస్థను కోరడం ఎంతమాత్రం సబబుకాదు. అందువల్ల తెలంగాణా ప్రభుత్వానికి గిరిజనుల భూమి పరిపాలనా విషయంలో చిత్తశుద్ధి ఉంటే కోనేరు రంగారావు భూమి కమిటీ గిరిజన భూమి హక్కుల పరిరక్షణ కోసం చేసిన సిఫార్సులు అమలు చేయాలి. కోనేరు రంగారావు సిఫార్సుల్లో భాగంగా గిరిజన భూమి హక్కుల చట్టాలు తీసుకువస్తే గిరిజనులకు ఎంతో మేలు చేసినట్లువుతుంది.



**డా|| పల్లా త్రినాథరావు**, న్యాయవాది
సెల్ - 9618296682


**సుప్రీంకోర్టు రామ్ కిర్పాల్ మరియు బీహార్ రాష్ట్ర ప్రభుత్వం మధ్య 1969లో నడిచిన కేసులో భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ క్రింద గవర్నర్‌కు గల శాసనాధికారాల రాజ్యాంగ బద్ధతను పేర్కొంటూ షెడ్యూలు ప్రాంతాలకు చట్టాలు మినహాయింపు లేదా నియంత్రణ చేసే అధికారం గవర్నర్‌కు ఉంటుందని పేర్కొంది.**

**ఏజెన్సీ న్యాయవ్యవస్థపై వచ్చిన చర్చ ఏ రూపంలో ఉన్నప్పటికీ ఎవరి ప్రేరణతో చర్చ వచ్చినప్పటికీ గిరిజనుల ప్రయోజనాలకు భిన్నంగా ఉండే న్యాయవ్యవస్థను కోరడం ఎంతమాత్రం సబబుకాదు. అందువల్ల తెలంగాణా ప్రభుత్వానికి గిరిజనుల భూమి పరిపాలనా విషయంలో చిత్తశుద్ధి ఉంటే కోనేరు రంగారావు భూమి కమిటీ గిరిజన భూమి హక్కుల పరిరక్షణ కోసం చేసిన సిఫార్సులు అమలు చేయాలి.**


**నోరు మాట్లాడుతుంటే, నొసలు వెక్కిరించినట్లు**




## ఏదీ ఆదివాసీలకు ఆహార భద్రత

స్థూల జాతీయ ఆదాయం (GDP) పెరుగుదల అంకెలను చూసి సంబరపడుతున్న వారికి పౌష్టికాహార లోపంతో మరణిస్తున్న సాటి భారతీయుల గణాంకాలు రుచించకపోవచ్చును. ఆకలితో, అర్ధాకలితో ప్రతి సంవత్సరం 25 లక్షల మంది భారతీయులు మరణిస్తున్నారు, అంటే ప్రతి రోజు 7వేల మంది ఈవిధంగా విగతజీవులు అవుతున్నారని అర్థం. మిరిమిట్లు గొలిపే ఆకాశ సౌధాల కిందన ఆకలి చీకట్లు ముసురుకుంటున్నాయి. అంతర్జాతీయ ఆహార పరిశోధన సంస్థ భారతదేశంలో "ఆకలి" సమస్య తీవ్రంగా వుందని ప్రకటించింది.

దేశ స్థూల జాతీయ ఆదాయ అంచనాలు పెరుగుతుంటే పోషకాహారం అందనివారి సంఖ్య కూడా దానితో సమానంగా పోటిపడుతున్నది. ఒక రోజుకు, ఒక వ్యక్తి తీసుకోవలసిన పోషకాహారం 1972-73లో 2246 కేలరీలు వుండగా అది 2009-2010కి 2020కి పడిపోయింది. ఇది పల్లెల సంగతి. అదే పట్టణాలలో అదే కాలానికి 2017 నుండి 1946కి తగ్గిపోయింది. అత్యవసర వస్తువుల ధరలు పెరగడం, సంపాదన తగ్గడం, ఇతర ఖర్చులు (విద్య, ఆరోగ్యం, రవాణా వగైరా) పెరగడంతో ఆహారం మీద ఖర్చును తగ్గించుకోవడం ఇందుకు కారణాలు.

వయసుకు ఉండవలసిన ఎత్తు, ఆ ఎత్తుకు తగిన బరువు, వయసుకు వుండవలసిన బరువు అనే మూడు సూచికల ఆధారంగా పరిశీలిస్తే దళితులు, ఆదివాసీలు, మహిళలు, పిల్లలు తీవ్ర పోషకాహార లేమితో వున్నారని స్పష్టమౌతుంది. ఆహార భద్రతను ఆహార హక్కుగా గుర్తించి ప్రజలందరికీ నాణ్యమైన ఆహారాన్ని, చౌక ధరకు అందజేయడానికి గత కాంగ్రెస్ ప్రభుత్వం 2013 సెప్టెంబరు నెలలో "ఆహార భద్రత చట్టాన్ని" తీసుకువచ్చింది. ఈ చట్టంకు ముందే సుప్రీం కోర్టు "ఆహార హక్కు" (పి.యు.సి.సి. వెర్సస్ యూనియన్ ఆఫ్ ఇండియా) కేసులో వివరమైన మార్గదర్శకాలు ఇచ్చి ఉంది. ఆహార భద్రత చట్టం ద్వారా గ్రామీణ ప్రాంతాలు 75%, పట్టణాలలో 50%, ప్రజలకు ఆహార భద్రత కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒక మనిషికి, ఒక నెలకు 5 కేజిలు ఆహారం (బియ్యం / గోధమలు) ఒక హక్కుగా లభిస్తుందని చెప్పారు. అయితే ఐ.సి.ఎం.ఆర్. (ICMR - ఇండియన్ కౌన్సిల ఆఫ్ మెడికల్ రీసెర్చి) మార్గదర్శకాల ప్రకారం ఒక మనిషికి, ఒక నెలకు కనీసం 14 కేజీలు కావాలి. చట్టం ద్వారా ఇస్తామన్నది కేవలం 5 కేజీలు)

అయితే ఈ చట్టం ఆదివాసీ ప్రాంతాలలో ఎలా అమలౌతున్నది? క్షేత్ర స్థాయిలో ఆదివాసీలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారో చూద్దాం. అక్కడికి వెళ్ళేముందు ఆదివాసీ ప్రాంతాలకు సంబంధించి రాజ్యాంగంలో వున్న ప్రత్యేక ఏర్పాటును గూర్చి తెలుసుకోవాలి.

**దేశ స్థూల జాతీయ ఆదాయ అంచనాలు పెరుగుతుంటే పోషకాహారం అందనివారి సంఖ్య కూడా దానితో సమానంగా పోటిపడుతున్నది. ఒక రోజుకు, ఒక వ్యక్తి తీసుకోవలసిన పోషకాహారం 1972-73లో 2246 కేలరీలు వుండగా అది 2009-2010కి 2020కి పడిపోయింది. ఇది పల్లెల సంగతి. అదే పట్టణాలలో అదే కాలానికి 2017 నుండి 1946కి తగ్గిపోయింది. అత్యవసర వస్తువుల ధరలు పెరగడం, సంపాదన తగ్గడం, ఇతర ఖర్చులు (విద్య, ఆరోగ్యం, రవాణా వగైరా) పెరగడంతో ఆహారం మీద ఖర్చును తగ్గించుకోవడం ఇందుకు కారణాలు.**

ఆదివాసీ ప్రాంతాలను రాజ్యాంగం 5వ, 6వ షెడ్యూల్ ప్రాంతాలుగా వర్గీకరించి వున్నది. మన తెలంగాణా, ఆంధ్ర రాష్ట్రాలలోని ఆదివాసీ ప్రాంతాలు 5వ షెడ్యూల్డ్ పరిధిలోకి వస్తాయి. చట్టాలు, నియమాలు, మార్గదర్శకాలు ఏవి చేసినా వాటిని 5వ షెడ్యూల్డ్ ప్రాంతాలకు అన్వయించే సందర్భంలో, అవి ఆదివాసీ ప్రజలకు ఎంతవరకు ఉపకరిస్తాయో పరిశీలించవలసిన బాధ్యత గవర్నరుపై వుంది. గిరిజన శాసన సభ్యుల సలహా మండలి సలహాలను గవర్నరు స్వీకరించాలి.

సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం మైదాన ప్రాంతాలకు తీసుకువస్తున్న ప్రతి సాంకేతిక ప్రక్రియను ఎలాంటి పరిశీలన లేకుండానే, ఆదివాసీ ప్రాంతాల ప్రత్యేక పరిస్థితులను పరిగణలోనికి తీసుకోకుండానే యథాతథంగా వర్తింపచేస్తున్నది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన వారికి "టెక్నాలజి" అంటే మహామోజు. వేలిముద్రలు (బయోమెట్రిక్) గుర్తింపు ద్వారా ప్రతి నెల రేషన్ తీసుకోవాలని నియమం పెట్టారు. తదుపరి ఆధార్ గుర్తింపును దానికి అనుసంధానం చేసారు. ఇప్పుడు బ్యాంకు ఖాతాను కూడా 'లింకు' చేస్తామని అంటున్నారు. ప్రయోగాత్మకంగా కొన్ని గ్రామాలలో మొదలు పెట్టారు. రేషన్‌కార్డుతోను, బయోమెట్రిక్ గుర్తింపుతో అనుసంధానం చేసిన తరువాత 9లక్షల బోగస్ కార్డులు ఏరివేసామని ప్రభుత్వం అంటుంది. అయితే ఆదివాసీ ప్రాంతాలకు సంబంధించి ఇందులో ఎన్ని కార్డులు వున్నాయి? అవి ఎవరివి అనే లెక్క తీస్తే తప్పా, విషయం తెలదు. మైదాన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని రూపొందిస్తున్న ఈ సాంకేతిక ప్రక్రియలు సరాసరి ఆదివాసీ ప్రాంతాలకు అన్వయిస్తుండంతో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎలా వున్నాయో ఇప్పుడు చూద్దాం.

రేషన్‌కార్డుతోను, బయోమెట్రిక్ గుర్తింపుతో అనుసంధానం చేసిన తరువాత 9లక్షల బోగస్ కార్డులు ఏరివేసామని ప్రభుత్వం అంటుంది. అయితే ఆదివాసీ ప్రాంతాలకు సంబంధించి ఇందులో ఎన్ని కార్డులు వున్నాయి? అవి ఎవరివి అనే లెక్క తీస్తే తప్పా, విషయం తెలదు.



రేషన్‌షాపు ద్వారా ఎవరికి, ఎంత రేషన్ ఇవ్వాలనే "కీ" రిజిస్టరును కంప్యూటర్ ప్రోగ్రాం ద్వారా రూపొందించి ఏ నెలకు, ఆ నెల పంపిస్తున్నారు. అంటే శాశ్వత 'కీ రిజిస్టరు' స్థానంలో, ప్రతి నెల ఒక 'కీ రిజిష్టరు' సృష్టించబడుతున్నది. ఆ ఎలక్ట్రానిక్ కీ రిజిష్టరులో రేషన్‌కార్డు ఎదురుగా ఎంత రేషన్ కేటాయించబడిందో అంతే కార్డు హోల్డర్‌కు లభిస్తుంది. కార్డులో వున్న సమాచారంతో ఇక సంబంధం లేదు. విశాఖజిల్లా, హుకుంపేట మండలం, సుకురు గ్రామ పంచాయితీలో "మేభా" అనే గ్రామం వుంది. ఇది కొండదొరల గ్రామం. 53 కుటుంబాలకు తెల్లరేషన్ కార్డులు ఉన్నాయి. 2014 వరకు వారికి కార్డులోని కుటుంబ సభ్యుల ప్రకారం రేషన్ లభించేది. కాని 2014 తరువాత కార్డులో ఎంతమంది ఉన్నా 5 కేజీలు మాత్రమే ఇస్తున్నారు. ఉదా॥కు బాలన్న రేషన్ కార్డు నెంబరు 030315300003, కార్డులో వున్న సభ్యులు 5గురు, కాని రేషన్ ఇస్తున్నది కేవలం 5 కేజీలు. కార్డులో ఉన్న వారందరికీ ఆధారు చేయించారు. ప్రభుత్వ అధికారులందరినీ కలిసారు, అయినా ఫలితం లేదు. ఆన్‌లైన్ రేషన్ కార్డులో మిగిలిన వారి పేర్లు చూపించనందున పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, వృద్ధులకు పెన్షన్‌లు కూడా రావటం లేదు.

మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో వేతనం పొందాలంటే వేలిముద్రల గుర్తింపు జరగాలని షరతు పెట్టారు. ఆదివాసీలు నానా అవస్థలు పడి గుర్తింపు సెంటర్లకు పరిగెత్తారు. ఆ తదుపరి రేషన్ కోసం ఆధారు లింక్ చేయాలంటే మళ్ళీ పరిగెత్తారు.

మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో వేతనం పొందాలంటే వేలిముద్రల గుర్తింపు జరగాలని షరతు పెట్టారు. ఆదివాసీలు నానా అవస్థలు పడి గుర్తింపు సెంటర్లకు పరిగెత్తారు. ఆ తదుపరి రేషన్ కోసం ఆధారు లింక్ చేయాలంటే మళ్ళీ పరిగెత్తారు. మండల కేంద్రాలలో జెరాక్సు, ఇంటర్‌నెట్, ఫొటో సెంటర్లు గత మూడేళ్ళలో విపరీతంగా పెరిగిపోయాయి. కరెంట్ లేకపోతే జనరేటర్‌పై ఒక పేజీ జిరాక్సు తీయడానికి 10 రూ॥లు వరకు వసూలు చేస్తున్నారు. ఈ సెంటర్లు చాలా మట్టుకు గిరజనేతరులవే.

గత నెల 20 కేజీలు పొందిన కుటుంబానికి వచ్చే నెల అంతే రేషన్ వస్తుందన్న హామి లేదు. చింతపల్లి మండలం అన్నవరం పంచాయితీకి చెందిన 40 రేషన్ కార్డులకు ఈ విధంగా సగానికి సగం రేషన్ తగ్గిపోయింది. అధికారులను అడిగితే "ఆధార్ సీడింగ్" అవ్వలేనట్లుందని జవాబు. అలా అయితే గతనెల



ఒంటి కాలు మీద అయ్యప్ప వస్తాడు, పోతాడు (తలుపు)

ఎలా ఇచ్చారు? అని ప్రశ్నిస్తే “ఏమో! అంతా పై నుండి వస్తుంది మా చేతుల్లో ఏమి లేదని” సమాధానం. మళ్ళీ వీరందరికీ ఆధారు కార్డులు వున్నాయి. ఉపాధి పథకం పనులలో పాల్గొని వేతనాలు పొందుతున్నారు. మండల కేంద్రానికి వెళ్ళి ఈ సేవా– సెంటరులో ఫొటోలు, వివరాల జెరాక్సులు ఇచ్చి నగదు చెల్లించుకోవాలి. మీ ‘సీడింగ్’ అయిపోయిందని ఈ–సేవా వాడు చెపుతాడు, వచ్చే నెల రేషన్ మాత్రం పెరగదు.

ఆదివాసీ ప్రాంతాలలో జనన మరణాలు వివరాలు నమోదు వుండదు. రేషన్‌కార్డు ఇచ్చేటప్పుడే స్థానిక అధికారులు తమకు తోచిన వయసు వేస్తారు. రేషన్ కార్డు మీద ఒక వయస్సు, ఆధారు కార్డు మీద మరో వయస్సు వుందని పెన్షన్‌లు తిరస్కరించిన సందర్భాలు వున్నాయి. కంప్యూటర్ ప్రోగ్రాం ద్వారా తయారౌతున్న రేషన్ కీ–రిజిస్టర్ల నుండి పేర్లు తొలగిపోతున్నాయి. అవి మరో రేషన్ షాపు జాబితాలో దర్శనం ఇస్తున్నాయి. కొండలు దాటుకొని అంతదూరం వెళ్ళలేక రేషన్ వదిలివేస్తున్నారు. వరుసగా మూడు నెలలు తీసుకోకపోతే ఆ కార్డు తనంతటతానే రద్దయిపోయే ప్రమాదం వుంది. సాధారణంగా మైనదా ప్రాంతాలలో ‘సోమవారం’ ఫిర్యాదుల దినంగా అధికారులు పాటిస్తారు. కాని ఆదివాసీ ప్రాంతాలలో వారు సంతరోజు నాడే మండల కేంద్రానికి వస్తారు. ఆ రోజు తాశీల్దారు ఆఫీసు వద్ద జిరాక్సు కేంద్రాలు, ఈ–సేవా కేంద్రాల వద్ద ఆదివాసీలు గుంపులుగా మీకు కనిపిస్తారు. ఎవర్ని కదిలించినా ఇవే కథలు.

ఇది చాలక, ఆదివాసీలను మరింత భాదించడానికీ సాంఘిక సంక్షేమశాఖ పెన్షన్‌లను ‘ఆన్‌లైన్’తో అనుసంధానం చేసింది ప్రభుత్వం. రేషన్‌కార్డును, బయోమెట్రిక్ గుర్తింపును, ఆధారును, బ్యాంకు ఖాతాతో అనుసంధానం చేసే ప్రయత్నం జరుగుతుంది. ఆదివాసీ ప్రాంతాలకు ‘నెట్ కనెక్టివిటీ’ సరిగ్గా వుండదు. ఎక్కడ కనెక్టివిటి ఉంటే అక్కడికి ఆదివాసీ వృద్ధులు, వికలాంగులు, మహిళలు చేరుకోవాలి. అక్కడకి గ్రామ పంచాయితీల కార్యదర్శులు, వేలిముద్రలు గుర్తింపు మిషన్, ఒక టేబ్‌తో చేరుకుంటారు. ఈ టేబ్ చార్జింగ్ రెండు గంటలు నిలుస్తుంది. ఆ లోగా కనెక్టవిటీ దొరకాలి, ఆదివాసీలు చేరుకోవాలి. అన్ని సక్రమంగా జరిగితే పెన్షన్ అందినట్లు లేకపోతే లేదు. ప్రజల వద్దకు పాలన, ఇంటింటికి జన్మభూమి అంటున్నవారు ఆదివాసీల ఇళ్ళకు వెళ్ళి పెన్షన్ ఇవ్వలేరా?

ఇప్పుడు మరో కొత్త ప్రయోగానికి తెరలేపారు. రేషన్ తీసుకోవాలంటే మీరు నగదు చెల్లించనవసరం లేదు. మీ రేషన్, కార్డు, బయోమెట్రిక్ గుర్తింపు, ఆధారును బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేస్తారు. మీకు కావలసిన రేషన్ తీసుకోగానే డీలరు వద్ద వున్న మిషన్‌లో వివరాలు నమోదు చేస్తే మీ ఖాతా నుండి డబ్బు బదిలీ అవుతుంది. అలా జరగాలంటే మీ ఖాతాలో వుండవలసిన నగదు తగ్గకుండా చూసుకోవాలి. నగదు తక్కువ వుంటే బదలీ జరగదు. అలాంటి సందర్భంలో ప్రస్తుతానికి నగదు చెల్లించే వెసులుబాటు ఇచ్చారుగానీ నెమ్మదిగా దాన్ని తీసేస్తారు.

సంక్షేమ పథకాలను పేదలకు అందించడంలో నూతన సాంకేతిక ప్రక్రియలను ఉపయోగించకూడదని ఎవరూ అనటం లేదు. కానీ ఆదివాసీల వంటి ప్రత్యేక సాంఘిక సమూహాలకు అన్వయించేటప్పుడు లోతైన పరిశీలన జరపవలసి వుంది. దాంతోబాటు సమస్య ఎదురైతే వెంటనే స్పందించి, సరిచేసే వ్యవస్థను అందుబాటులో వుంచాలి. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ఎప్పుడు లేనంత దుర్భలంగా తయారయ్యింది. ఆ శాఖ ఉన్నతాధికారులు క్షేత్ర పర్యటనలు ఎప్పుడో మానేసారు. ముఖ్యమంత్రి కార్యాలయం ఏం చెపితే దానికి తలవూపడమే గిరిజన సంక్షేమంగా మారడం భాదాకరం! మరోవైపు ఆదివాసీ సంఘాలదీ అదే పరిస్థితి!



**బి. చక్రధర్,** సెల్ – 9246522344

**కంప్యూటర్ ప్రోగ్రాం ద్వారా తయారౌతున్న రేషన్ కీ–రిజిస్టర్ల నుండి పేర్లు తొలగిపోతున్నాయి. అవి మరో రేషన్ షాపు జాబితాలో దర్శనం ఇస్తున్నాయి. కొండలు దాటుకొని అంతదూరం వెళ్ళలేక రేషన్ వదిలివేస్తున్నారు. వరుసగా మూడు నెలలు తీసుకోకపోతే ఆ కార్డు తనంతటతానే రద్దయిపోయే ప్రమాదం వుంది.**

**ఆదివాసీ ప్రాంతాలకు ‘నెట్ కనెక్టివిటీ’ సరిగ్గా వుండదు. ఎక్కడ అవకాశం వుందో అక్కడికి ఆదివాసీ వృద్ధులు, వికలాంగులు, మహిళలు చేరుకోవాలి. అక్కడకి గ్రామ పంచాయితీల కార్యదర్శులు, వేలిముద్రలు గుర్తింపు మిషన్, ఒక టేబ్‌తో చేరుకుంటారు. ఈ టేబ్ చార్జింగ్ రెండు గంటలు నిలుస్తుంది. ఆ లోగా కనెక్టవిటీ దొరకాలి, ఆదివాసీలు చేరుకోవాలి. అన్ని సక్రమంగా జరిగితే పెన్షన్ అందినట్లు లేకపోతే లేదు. ప్రజల వద్దకు పాలన, ఇంటింటికి జన్మభూమి అంటున్నవారు ఆదివాసీల ఇళ్ళకు వెళ్ళి పెన్షన్ ఇవ్వలేరా?**





## ఉపాధి హామి పథకం కూలీలు - నిర్మాణ కార్మికులేనా?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్గాన్ని పునఃవ్యవస్థీకరించిన తరువాత మంత్రి పదవి చేపట్టిన కొత్తవారిలో ముఖ్యమంత్రి తనయుడు నారా లోకేష్ గారు ఒకరు. వీరికి గ్రామీణాభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజి శాఖలను అప్పగించారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం అయిన తరువాత, ఆయన మొదటి సంతకం చేసిన (వార్త ప్రసార సాధనాల సమాచారం మేరకు) ఫైలు ఏమిటంటే, మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం (MGNREGS)లో పని పొందిన గ్రామీణ కూలీలను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పరిధిలోనికి తెచ్చి నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా లభిస్తున్న సంక్షేమ పథకాలను వీరికి కూడా అందజేయుటకు ఉద్దేశించినది. దీని ద్వారా రాష్ట్రంలో 30 నుండి 40 లక్షల గ్రామీణ కార్మికులు లబ్ధిపొందుతారని చెప్పుకున్నారు. దీనిపై కార్మిక మంత్రిత్వశాఖ నుండి ఎలాంటి ప్రకటన ఇంతవరకు రాలేదు. వారు ఏమనుకుంటున్నారో తెలీదు. ఈ నిర్ణయం మంచి చెడ్డలను చర్చించడం ప్రస్తుత వ్యాసం ఉద్దేశ్యం.

నగరాలు, మహానగరాలు, పట్టణాలలోని నిర్మాణ రంగం (భవన నిర్మాణంతో కలుపుకొని)లో ఉన్న కార్మికుల మూలాలు గ్రామాలలో ఉన్నాయనడానికి సందేహించనవసరం లేదు. ఈ రోజుకీ అనేక మంది నిర్మాణ కార్మికులు వ్యవసాయ పనుల సమయంలో వాటిలో పాల్గొంటారు. ముఖ్యంగా మండల కేంద్రాలు, దగ్గరలోని పట్టణాలలోని నిర్మాణ పనులకు వచ్చే కార్మికులు అర్ధ–వ్యవసాయ కార్మికులే. అయితే సాధారణంగా నిర్మాణ పనులు జరిగేది పట్టణాలలో, ఉపాధి హామి పథకం పనులు జరిగేవి గ్రామాలలో. నిర్మాణ కార్మికుల కోసం ఏర్పడిన సంక్షేమ బోర్డు నిధులను గ్రామీణ ఉపాధి హామి పథకంలోని గ్రామీణ కార్మికులకు పంపిణీ చేయవచ్చునా? అన్నది భవన నిర్మాణ కార్మిక సంఘాల వారు అడుగుతున్న ప్రశ్న. ఈ రంగాలు, నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు, దాని నిధులు గూర్చి తెలియనివారికి ఈ ప్రశ్నలోని ఆవేదన అర్ధంగాకపోవచ్చు. కనుక ఈ సంగతులు పాఠకులు తెలుసుకోవడం అవసరం.

**సాధారణంగా నిర్మాణ పనులు జరిగేది పట్టణాలలో, ఉపాధి హామి పథకం పనులు జరిగేవి గ్రామాలలో. నిర్మాణ కార్మికుల కోసం ఏర్పడిన సంక్షేమ బోర్డు నిధులను గ్రామీణ ఉపాధి హామి పథకంలోని గ్రామీణ కార్మికులకు పంపిణీ చేయవచ్చునా? అన్నది భవన నిర్మాణ కార్మిక సంఘాల వారు అడుగుతున్న ప్రశ్న.**

మనదేశ కార్మిక రంగంలో అసంఘటిత కార్మికులు 93 శాతం. ఇందులో వ్యవసాయ కార్మికుల (43 శాతం) తరువాత రెండవ స్థానం నిర్మాణ కార్మికులదే (సుమారుగా 8

**పంది ఎంత బలిసినా నంది కాదు**

శాతం). అసంఘటిత కార్మికులు అంటే నిజంగానే వారు 'అసంఘటితులు'. కానీ భవన నిర్మాణ, నిర్మాణ రంగాలలోని కార్మికుల కోసం పనిచేసే స్వతంత్ర కార్మిక సంఘాలు చాలా కాలం ముందే మొదలయ్యాయి. ముఖ్యంగా తమిళనాడు, కర్నాటక, కేరళలో వామపక్ష నిర్మాణ కార్మికుల సంఘాలవారు సమస్యలపై పనిచేయడం ఎప్పుడో మొదలైంది. వీరి కృషి ఫలితంగా 1996లోనే పార్లమెంటు రెండు చట్టాలు చేసింది. వాటి సారాంశం ఏమిటంటే 10 లక్షలు రూ॥లకు మించిన ఏ నిర్మాణ పని (ప్రాజెక్టు) చేపట్టినా దాని మొత్తం వ్యయ అంచనాపై ఒక శాతం (1%) సెస్సుగా చెల్లించవలసి ఉంటుంది. ఈ నగదును నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వెచ్చించాలి.

రెండవ చట్టం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలి. ముందు చెప్పిన చట్టం ద్వారా వచ్చే ఒక శాతం సెస్సు నగదును ఈ బోర్డు ద్వారా నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వెచ్చించాలి. ఈ రెండింటిని కలిపి చూస్తే మనకు అర్థమౌతున్నదేమిటంటే, నిర్మాణ యజమాని లేదా కాంట్రాక్టరు తాను కార్మికులకు కల్పించవలసిన సంక్షేమ వ్యయాన్ని బోర్డుకు చెల్లిస్తున్నాడు. 'బోర్డు' యజమానికి ప్రతినిధిగా ఆపని చేస్తుందన్నదని అర్థం. 1996 పార్లమెంటు చట్టం 'నిర్మాణం' అంటే ఏమిటో నిర్వచించింది. నిర్మాణ రంగంకు చెందిన సుమారు 28 రకాల పనులు (ఉదా॥కు తాపీ పని, కాంక్రీటు కలపడం, ప్లంబింగు వగైరా) చేసే కార్మికులు బోర్డులో సభ్యులుగా చేరుటకు అర్హులు.

1996లోనే పార్లమెంటు చట్టం చేసినా ఏ రాష్ట్రం కూడా బోర్డులు ఏర్పాటుకు, యజమానులు, కాంట్రాక్టర్ల నుండి సెస్సు వసూళ్ళకు ఎలాంటి ఆసక్తి చూపలేదు. కేరళ, తమిళనాడు ఇందుకు మినహాయింపు. అక్కడ 1996కు ముందే రాష్ట్ర చట్టాలు ఉన్నాయి. 2006లో స్వతంత్ర కార్మిక సంఘాలు సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసాయి. 2006లో జస్టిస్ బాలకృష్ణ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తూ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు వెంటనే బోర్డులు ఏర్పాటు చేయాలని, సెస్సు వసూలు చేపట్టాలని ఆదేశించారు. అయినా ఎవరూ కదలలేదు. దాంతో కోర్టు ధిక్కార వాజ్యం దాఖలయ్యింది. దాని ఫలితంగా అన్ని చోట్ల బోర్డులు ఉనికిలోకి వచ్చాయి.

సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వుల తరువాత మన రాష్ట్రంలో కదలిక వచ్చింది. 2007 ఏప్రిల్ నెలలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పడింది. 1996 పార్లమెంటు చట్టం ప్రకారం ఈ బోర్డులో చేరాలంటే గత సంవత్సరం 90 రోజులకు తక్కువగాకుండా నిర్మాణ కార్మికునిగా, కార్మికురాలిగా పనిచేసి ఉండాలి. నెలకు ఒక రూపాయి చొప్పున పన్నెండు నెలలకు 12 రూ॥లు, రిజిస్ట్రేషన్ రుసుముగా 50 రూ॥లు చెల్లించాలి. ఇప్పుడు ఐదు సంవత్సరాలకు 60 రూ॥లు చెల్లించే వెసులుబాటు ఇచ్చారు. సభ్యత్వం సకాలంలో చెల్లించకపోతే బోర్డు సభ్యత్వం రద్దు అవుతుంది.

నేషనల్ సేంపిల్ సర్వే ప్రాతిపదికగా తీసుకొని రూపొందించిన గణాంకాల ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాలలో కలిపి 48 లక్షల మంది నిర్మాణ కార్మికులు ఉంటారని ఒక అంచనా. 2016 జనవరి నాటికి ఆంధ్ర రాష్ట్రంలో 15 లక్షలు, తెలంగాణాలో 7 లక్షల కార్మికులు బోర్డులో సభ్యులుగా వున్నారు. ఆంధ్ర, తెలంగాణ బోర్డుల వద్ద 1117.25 కోట్లు, 231.02 సెస్ నిధులు ఉన్నాయి. ఈ నిధుల నుండి వివిధ సంక్షేమ పథకాలకు వీరు ఖర్చు చేసింది కేవలం 16, 17 శాతం మాత్రమే. మిగిలిన నిధులు బ్యాంకు డిపాజిట్ల రూపంలో మురుగుతున్నాయి.



**10 లక్షలు రూ॥లకు మించిన ఏ నిర్మాణ పని (ప్రాజెక్టు) చేపట్టినా దాని మొత్తం వ్యయ అంచనాపై ఒక శాతం (1%) సెస్సుగా చెల్లించవలసి ఉంటుంది. ఈ నగదును నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వెచ్చించాలి. రెండవ చట్టం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలి.**

**సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వుల తరువాత మన రాష్ట్రంలో కదలిక వచ్చింది. 2007 ఏప్రిల్ నెలలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పడింది. 1996 పార్లమెంటు చట్టం ప్రకారం ఈ బోర్డులో చేరాలంటే గత సంవత్సరం 90 రోజులకు తక్కువగాకుండా నిర్మాణ కార్మికునిగా, కార్మికురాలిగా పనిచేసి ఉండాలి.**

నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు వస్తున్న నిధులు ఒక శాతం సెస్సు వసూళ్ళు ఆ కార్మికుల కష్టార్జితమని పాఠకులు గుర్తించాలి. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌ల నుండి ఎర్రని ఏగాణి రావటం లేదు. సెస్సును పూర్తిస్థాయిలో వసూలు చేయడంపై గానీ లేదా వచ్చిన నిధులను పూర్తి స్థాయిలో కార్మికుల సంక్షేమానికే వెచ్చించడానికిగానీ ఎలాంటి ఆసక్తి చూపని ప్రభుత్వాలు (నిధుల వ్యయంలో కేరళ 93.42 శాతంతో అగ్రస్థానంలో ఉంది) ఈ బోర్డు నిధులను దారి మళ్ళించడానికి ప్రయత్నాలు చేస్తూ వస్తున్నాయి. ముఖ్యంగా కార్మిక సంక్షేమ మంత్రి, ముఖ్యమంత్రి బొమ్మలతో రాష్ట్రమంతటా ప్రచారం చేసుకోవడానికి ఈ డబ్బును మంచి నీళ్ళ ప్రాయంలా ఖర్చు చేస్తున్నారు.

భవన / నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం యజమానులు చెల్లించిన సెస్సును జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కార్మికులకు వెచ్చించడానికి మన రాష్ట్ర ప్రభుత్వం అమితమైన ఆసక్తిని ప్రదర్శిస్తున్నది. ఈ సందర్భంగా కొన్ని ప్రశ్నలు వారిని అడగవలసి ఉంది. ఉపాధి హామి పథకం పనులు 'నిర్మాణం' అనే నిర్వచనంలోకి వస్తాయా? రావా? అన్న చర్చను ప్రక్కకు పెడదాం. గ్రామీణ అభివృద్ధి శాఖ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు ఒక శాతం సెస్సు చెల్లించడానికి సిద్ధంగా వున్నదా?. ఉపాధి హామి పథకంలో చేసే పనులలో 60శాతం శ్రామికులపైన 40శాతం సామాగ్రిపైన ఖర్చు చేయాలనే నియమం ఉంది. సామాగ్రి వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం తనకు వచ్చే 5శాతం సీనరైజ్ పన్నును ఉపాధి పథకం పనుల నుండి ఎప్పటి నుండో వసూలు చేసుకుంటున్నది, కాని ఏనాడు ఒక శాతం సెస్సు మాత్రం బోర్డుకు చెల్లించలేదు. ఈ విషయమై రాష్ట్ర హైకోర్టులో దాఖలైన వాజ్యంలో గ్రామీణ అభివృద్ధి శాఖ, కార్మిక శాఖలు ఇంతవరకు కౌంటరు దాఖలు చేయలేదు.

ప్రస్తుతం గ్రామీణాభివృద్ధిశాఖకు కమీషనరుగా వున్న ఐ.ఎ.ఎస్. అధికారి అంతకు ముందు కార్మికశాఖ కమీషనర్‌గా పనిచేసారు. అప్పుడు కమీషనర్ హోదాలో జిల్లాలు తిరిగి సెస్సు కట్టకపోతే తాటతీస్తామని హెచ్చరించేవారు. ఇప్పుడు ఆ సంగతులన్నీ మర్చిపోయినట్లు వున్నారు.

2015-2016, 2016-2017లో మన రాష్ట్రంలో ఉపాధి హామి పథకంలో నమోదైన కుటుంబాలు 81 లక్షల 63వేలు, 87 లక్షల 46 వేల వరకు వున్నారు. వీరిలో పని పొందిన కుటుంబాలు 35 లక్షలు, 39 లక్షలు. ఉపాధి హామి పథకంలో ఇచ్చే పని కుటుంబానికి 100 రోజులు. గ్రామీణ ప్రాంతాలలో ఒక కుటుంబంలో పని చేసేవారు కనీసం ముగ్గురు వుంటారు. ఇక మన రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాలలో కల్పించిన సగటు పని దినాలు 55 నుండి 53 రోజులు. పోని ఇద్దరు పని చేసారనుకున్న ఒకరికి వచ్చేది 30 నుండి 25 రోజులు. నిర్మాణరంగంలో 90 రోజులు (3 నెలలు) పనిచేసిన వారు మాత్రమే నిర్మాణ కార్మికుడనే నిర్వచనంలోకి వీరిని ఎలా ఇరికిస్తారు?

ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి మద్దతుదారుగా వుంది. కేంద్రమంత్రి వర్గంలో వారు సభ్యులుగా వున్నారు. అందుచేత చట్టాలను ఉల్లంఘించినా పర్వాలేదని వారు అనుకుంటున్నారు. "నీరు-చెట్టు" అని "వాడవాడల చంద్రన్న బాటలు" అని 80 నుండి 90 శాతం సామగ్రి వ్యయం, మిగిలింది నైపుణ్యమైన పని, రాష్ట్ర ప్రభుత్వ పన్నులు కలుపుకొని పనులను రూపొందిస్తున్నారు. వీటిని జన్మభూమి



**సెస్సును పూర్తిస్థాయిలో వసూలు చేయడంపై గానీ లేదా వచ్చిన నిధులను పూర్తి స్థాయిలో కార్మికుల సంక్షేమానికే వెచ్చించడానికిగానీ ఎలాంటి ఆసక్తి చూపని ప్రభుత్వాలు (నిధుల వ్యయంలో కేరళ 93.42 శాతంతో అగ్రస్థానంలో ఉంది) ఈ బోర్డు నిధులను దారి మళ్ళించడానికి ప్రయత్నాలు చేస్తూ వస్తున్నాయి. ముఖ్యంగా కార్మిక సంక్షేమ మంత్రి, ముఖ్యమంత్రి బొమ్మలతో రాష్ట్రమంతటా ప్రచారం చేసుకోవడానికి ఈ డబ్బును మంచి నీళ్ళ ప్రాయంలా ఖర్చు చేస్తున్నారు.**

**ఉపాధి హామి పథకంలో ఇచ్చే పని కుటుంబానికి 100 రోజులు. గ్రామీణ ప్రాంతాలలో ఒక కుటుంబంలో పని చేసేవారు కనీసం ముగ్గురు వుంటారు. ఇక మన రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాలలో కల్పించిన సగటు పని దినాలు 55 నుండి 53 రోజులు. పోని ఇద్దరు పని చేసారనుకున్న ఒకరికి వచ్చేది 30 నుండి 25 రోజులు. నిర్మాణరంగంలో 90 రోజులు (3 నెలలు) పనిచేసిన వారు మాత్రమే నిర్మాణ కార్మికుడనే నిర్వచనంలోకి వీరిని ఎలా ఇరికిస్తారు?**

**ఓరోరి పిల్లడా, నీ ఒడ్డేమి పొడుగేమీ, పట్టి చూస్తే పిడికెడు లేవు (పొద)**

కమిటీ సభ్యుల పేరుతో, పార్టీ కార్యకర్తలకు అప్పగిస్తున్నారు. వాజ్‌పేయి సమయంలో "పనికి ఆహార పథకం"ను "ఆహారానికి పని పథకంగా" మార్చినట్లు ఉపాధి హామి పథకంలో వ్యవస్థీకృతమైన అవినీతిని ప్రోత్సహిస్తున్నారు. కార్మికులను బుజ్జగించేందుకు, మభ్య పెట్టేందుకు భవన నిర్మాణ కార్మికుల బోర్డు వద్ద ఉన్న నిధులను "అత్త సొమ్ము అల్లుడు ధారబోసినట్లుగా" ఉపాధి పథకం కూలీలకు పంచుతామని చెపుతున్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు సభ్యుల నియామకాలు పార్టీ నాయకుల పునరావాస కేంద్రాలుగా మార్చారు. ఇందులో అధికార పార్టీ కార్మిక సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వ నిర్మాణ కార్మికుల వ్యతిరేక నిర్ణయాలను ప్రశ్నించరు. ముఖ్యమంత్రి కార్యాలయం డేష్ బోర్డు (తేది 16-04-2016 నాటికి) ప్రకారం లక్ష్యంగా పెట్టుకున్న సెస్సు వసూళ్ళు 252 కోట్లు, వసూలు చేసింది 123 కోట్లు. సెస్సు వసూలు చేయరు, చేసింది కార్మికులకు అందజేయరు. ఉపాధి హామి పథకం నిధుల నుండి 1శాతం సెస్సును సంక్షేమ బోర్డుకు ఇవ్వరు. అయినా మన బోర్డు సభ్యులు ప్రశ్నించరు? ఇక భవన నిర్మాణ కార్మిక సంఘాలే రోడ్డు ఎక్కాలి.

**పి.ఎస్. అజయ్‌కుమార్**
స్వరాజ్ అభియాన్, ఏ.పి.

**వాజ్‌పేయి సమయంలో "పనికి ఆహార పథకం"ను "ఆహారానికి పని పథకంగా" మార్చినట్లు ఉపాధి హామి పథకంలో వ్యవస్థీకృతమైన అవినీతిని ప్రోత్సహిస్తున్నారు. కార్మికులను బుజ్జగించేందుకు, మభ్య పెట్టేందుకు భవన నిర్మాణ కార్మికుల బోర్డు వద్ద ఉన్న నిధులను "అత్త సొమ్ము అల్లుడు ధారబోసినట్లుగా" ఉపాధి పథకం కూలీలకు పంచుతామని చెపుతున్నారు.**






## కౌలు రైతాంగం - వ్యవస్థాగత ఋణాలు

**వ్యవసాయం చేస్తున్న వాస్తవ రైతుల ఋణ అవస్థలను తొలగించే బాధ్యత సాగు చేయకుండా దాని మీద వస్తున్న ఆదాయంతో విలాసంగా బ్రతుకుతున్న వ్యక్తులపైనే ఉందని 1882లో 'సర్ విలియం వెడ్డర్ బర్న్' గుర్తించారు. వారి వద్ద నుండి డిపాజిట్లు వసూలు చేయించి, తద్వారా వాస్తవ రైతాంగాన్ని ఋణగ్రస్థతకు దూరం చేయాలని పూనాలో వ్యవసాయక బ్యాంకును స్థాపించడానికి పూనుకున్న మహాశయుడు ఆయన.**

మనదేశంలో వ్యవసాయమే ప్రధాన జీవనాడిగా చెప్పుకుంటున్న ఆర్థికవ్యవస్థ. అలాంటి వ్యవసాయం చేస్తున్న రైతుల స్థితిగతులు గూర్చి లోతుగా చెప్పేంత అనుభవం నాకు లేకపోవచ్చు కానీ, నాకున్న కొద్దిపాటి పరిశీలానాత్మక అనుభవంతో ఈ సమస్యను మీ ముందు ఉంచుతున్నాను.

వ్యవసాయం చేస్తున్న రైతుకు ఋణ సమస్య అనేది ఈ రోజే కొత్తగా వచ్చిన సమస్య కాదు. ఇది ఎప్పటి నుండో గ్రామీణ రైతాంగాన్ని అంటిపెట్టుకొని వస్తున్న ఒక పెద్ద సవాలు. ఈ సమస్యపైనే ఎన్నికలలో వాగ్దానంతో ప్రభుత్వాలు నిలబడుతున్నాయి, పడిపోతున్నాయి. కాని భూమిని సాగుచేస్తున్న రైతు సమస్య మాత్రం రోజు రోజుకి ముదిరిపోతూనే ఉంది.

వ్యవసాయం చేస్తున్న వాస్తవ రైతుల ఋణ అవస్థలను తొలగించే బాధ్యత సాగు చేయకుండా దాని మీద వస్తున్న ఆదాయంతో విలాసంగా బ్రతుకుతున్న వ్యక్తులపైనే ఉందని 1882లో 'సర్ విలియం వెడ్డర్ బర్న్' గుర్తించారు. వారి వద్ద నుండి డిపాజిట్లు వసూలు చేయించి, తద్వారా వాస్తవ రైతాంగాన్ని ఋణగ్రస్థతకు దూరం చేయాలని పూనాలో వ్యవసాయక బ్యాంకును స్థాపించడానికి పూనుకున్న మహాశయుడు ఆయన.

పైన నేను వాస్తవ రైతులు అని అన్నాను. అంటే దాని అర్థం కౌలుదారి గుర్తింపు చట్టం రాకముందు కూడా భూములు ఒకరివైతే, వాటిని సాగు చేసేవారు వేరే వాళ్ళుగా ఉన్నారు. అలా వ్యవసాయం చేసే వేరే వాళ్ళనే లేక వాస్తవ రైతులనే నేడు మనం కౌలుదారులుగా పిలుస్తున్నాము. ఈ కౌలుదార్ల విషయంలో నేడు నడుస్తున్న వాస్తవిక పరిస్థితులను ఒకసారి పరిశీలిద్దాం.


పంటరుణాల్లో 10% కౌలుదారులకు

లైసెన్సుడు సాగుదార్ల చట్టం వచ్చి ఏళ్ళు గడుస్తున్నా, దాని అమలుతీరు ఎంత లోపభూయిష్టంగా ఉందో మనందరికి తెలుసు. ఇలాంటి చట్టం ఒకటున్నట్లు కూడా గ్రామాల్లో చాలా మంది గ్రామీణ కౌలు రైతాంగానికి ఇప్పటికీ తెలియదంటే అతిశయోక్తి కాదు. సమస్యను మరింత స్పష్టంగా తెలుసుకోడానికి అసలు కౌలు రైతులు అంటే ఎవరు? కౌలుదారి అంటే ఏమిటో మనకి ప్రాథమిక అవగాహన అవసరం.

మన పరిభాషలో చెప్పుకోవాలంటే కౌలురైతులు అనగా ఒక భూస్వామి నుండి గానీ లేక భూ యజమాని నుండి గానీ భూమిని తనఖా రూపంలో గానీ, భాగానికి గానీ, వడ్డీకి గానీ, గళ్ళా రూపంలో గాని తీసుకొని సాగు చేసే వారని అర్థం. ఈ కౌలుదారు లేక

**పరిహాసపు బ్రాహ్మణునికి పాము కరిస్తే, మందులేక మరణించాడట!**

కౌలుదారి వ్యవస్థకు రక్షణ కల్పిస్తూ వచ్చిన చట్టమే లైసెన్సుడు సాగుదార్ల చట్టం. కౌలుదారి గుర్తింపు ఎలా జరుగుతుందో ఒకసారి పరిశీలిద్దాం. సాగు నిమిత్తం భూమిని కౌలుకు తీసుకున్న రైతును ప్రభుత్వ సిబ్బంది గ్రామస్థాయిలో గుర్తించి, దానిని మండల తాహశీల్దారు వారి కార్యాలయానికి పంపగా, తాహశీల్దారు వారు కౌలుదారి గుర్తింపు కార్డు (Tenant Farmer Identity Card) ను మరియు వ్యవసాయ ఋణ అర్హత కార్డు (Loan Eligibility Card LEC)ను ఆయా కౌలు రైతులకు ఇవ్వవలసి ఉంటుంది. ఇదీ కూడా సంవత్సరంలో ఎప్పుడుబడితే అప్పుడు కాకుండా ఫిబ్రవరి, మార్చి నెలల్లో కౌలు రైతులు గుర్తింపు కార్డులు నిమిత్తం సర్వే చేయిదలచుకుంటున్నామని గ్రామాల్లో ప్రజలందరికి తెలియపరచాలి. తదుపరి ఏప్రియల్, మే నెలల్లో పైన చెప్పిన పద్ధతులలో కౌలు రైతులకు ఋణ అర్హత కార్డులు మంజూరు చేయాలి. కొత్త కార్డులు అయితే కొత్త కార్డులు, అప్పటికే కౌలురైతుగా గుర్తింపు పొందినట్లయితే దానినే రెన్యువల్ చేయాలి.



ఈ చట్టంపైన భూ యజమానులకు ఒక అపోహ ఉంది. దయచేసి వారు దీనిని సున్నితంగా అర్థం చేసుకోవాలి. ఇక్కడ కౌలుదారుని గుర్తింపు చట్టం కౌలుదారులకు కేవలం వ్యవసాయ ఋణాలు నిమిత్తం మాత్రమే గుర్తింపు కార్డు ఇస్తున్నది తప్పితే భూమి మీద హక్కును కాదు. కాబట్టి భూ యాజమాన్యం ఎటువంటి అపోహలకు గురి కానవసరం లేదు. సాగు చేస్తున్న కౌలుదారినికి కావలసిన సంస్థాగత ఋణాల నిమిత్తం, ప్రకృతి వైపరీత్యాల కారణంగా వ్యవసాయం దెబ్బతిన్నప్పుడు ప్రభుత్వం నష్టపరిహారం మరియు వ్యవసాయక భూముల విషయంలో సౌలభ్యం కొరకు మాత్రమే ఇది పనికొస్తుంది. ఈ చట్టాన్ని అమలు చేయాలని సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లోను, విభజన అనంతరం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ రైతు స్వరాజ్య వేదిక, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ మరియు ఇతర మిత్ర సంఘాలు విస్తృత స్థాయిలో కృషి చేస్తున్నాయి. దీనిలో భాగంగానే విశాఖజిల్లాలో కృషిని ఇక్కడ ప్రస్తావించుకుందాం.

**ఈ ఏడాది ప్రభుత్వం తరపు నుండి వచ్చిన కొంత ఆశాజనకమైన వార్త ఏమిటంటే మొత్తం వ్యవసాయక ఋణాల్లో 10% కేవలం కౌలుదారులకే చెల్లించాలని భావించడం, గతేడాదితో పోలిస్తే ఇది 9.7% ఎక్కువ. 2016-2017 ఆర్థిక సంవత్సరంలో 9,155 కోట్లు రూ॥లు రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తుంది.**

విశాఖ జిల్లాలో 2015 నుండి ఈ చట్టాన్ని అమలు చేసి కౌలు రైతులను ఆదుకోవాలని, తద్వారా రైతాంగాన్ని రక్షించాలని పలు మండలాల్లో మండల తాహిశీల్దార్లకు వినతి పత్రాలు సమర్పించడం, గ్రామాల్లో, మండలాల్లో రైతాంగానికి చట్టంపై అవగాహన కల్పించడం జరుగుతూ వస్తుంది. ముఖ్యంగా మైదాన ప్రాంత రైతాంగానికి, గిరిజన ప్రాంత రైతాంగానికి వేరు వేరు ప్రాధాన్యతలు ఇచ్చి, చట్టం ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. గత మూడేళ్ళలో క్రింది మండలాల్లో తాహిశీల్దారును కలవడం, చట్టం అమలు నిమిత్తం వినతిపత్రాలు సమర్పించడం జరిగింది.

**2015** : బుచ్చియ్యపేట, రావికమతం, రోలుగుంట, నాతవరం, జి. మాడుగుల, చింతపల్లి, పాడేరు, హుకుంపేట, చీడికాడ, దేవరాపల్లి, చోడవరం, వి.మాడుగుల.

**2016** : బుచ్చియ్యపేట, నాతవరం, రోలుగుంట, రావికమతం, జి. మాడుగుల, చింతపల్లి, చోడవరం.



**2017** : బుచ్చియ్యపేట, రావికమతం, రోలుగుంట, జి. మాడుగుల, చింతపల్లి, హుకుంపేట, పెదబయలు, మునగపాక, చీడికాడ, దేవరాపల్లి, చోడవరం

ఈ ఏడాది ప్రభుత్వం తరపు నుండి వచ్చిన కొంత ఆశాజనకమైన వార్త ఏమిటంటే మొత్తం వ్యవసాయక ఋణాల్లో 10% కేవలం కౌలుదారులకే చెల్లించాలని భావించడం, గతేడాదితో పోలిస్తే ఇది 9.7% ఎక్కువ. 2016-2017 ఆర్థిక సంవత్సరంలో 9,155 కోట్లు రూ॥లు రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తుంది. ఒకవేళ ఇదే జరిగితే కౌలురైతులు కుదుటున పడి, సంస్థాగతా ఋణాలవైపు మొగ్గు చూపి, వడ్డీ వ్యాపారుల దోపిడీ నుండి బయట పడగలరని భావిద్దాం.

**జి. బాలు,** కో-ఆర్డినేటర్
ఎ.పి.వి.వి.యు. & రైతు స్వరాజ్య వేదిక







## ఆదివాసీ ప్రాంతాల్లో మారుతున్న పరిస్థితులు

లయసంస్థ తన కార్యక్రమాల అమలుకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాల రూపకల్పనకు ప్రతి ఆరునెలలకు ఒకసారి సమావేశం (స్ట్రేటజిక్ ప్లానింగ్ మీటింగ్) నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో గత సమావేశం సందర్భంగా (19-20, 2017) ప్రస్తుతం ఆదివాసీ ప్రాంతాలలో ముఖ్యంగా యువత, మహిళలు మరియు రైతుల విషయంలో సంభవిస్తున్న మార్పులపై ఒక సమగ్ర చర్చ జరిపింది. సంస్థలోని క్షేత్రస్థాయి కార్యకర్తలంతా చర్చలో పాల్గొన్నారు. అలాగే సంస్థ ఇన్నేళ్ళుగా అంతగా జోక్యం చేసుకోని లేక పనిచేయని రంగాలు, కానీ సమగ్ర అభివృద్ధి దృష్ట్యా నేడు తప్పనిసరిగా పని చేయవలసిన అవసరం ఉన్న అంశాలు ఏమిటనేది కూడా చర్చల్లో ప్రస్తావించడమైనది. ఇందుకు సంబంధించి వ్యక్తమై ముఖ్యాంశాల పరిశీలనే ఈ వ్యాస్య ముఖ్య ఉద్దేశ్యం. ముందుగా ఆదివాసీ ప్రాంతాల్లో మార్పుల గురించి చూద్దాం.

విద్యాపరంగా
అభివృద్ధి బాగుంది.
సొంత కమ్యూనిటీ
పట్ల గౌరవం లేదు
ప్రతికూల వైఖరి వుంది.
స్వార్థం బాగా పెరిగింది.
కోరికలు ఆకాంక్షలైతే
చాలా పెద్దవి కానీ అందుకు
తగ్గ సామర్థ్యాలు లేవు.
సులభంగా డబ్బు
సంపాదించాలని
ఆశిస్తున్నారు.

**యువత** : సాధారణ యువత మాదిరిగానే ఆదివాసీ యువతలో కూడా ఈ మధ్య కాలంలో ఎన్నో మార్పులు వస్తున్నాయి. వీటిలో అనుకూల, ప్రతికూల మార్పులు రెండూ ఉన్నాయి. అవి :

- ★ విద్యాపరంగా అభివృద్ధి బాగుంది.
- ★ సొంత కమ్యూనిటీ పట్ల గౌరవం లేదు ప్రతికూల వైఖరి వుంది.
- ★ స్వార్థం బాగా పెరిగింది.
- ★ కోరికలు ఆకాంక్షలైతే చాలా పెద్దవి కానీ అందుకు తగ్గ సామర్థ్యాలు లేవు.
- ★ సులభంగా డబ్బు సంపాదించాలని ఆశిస్తున్నారు.
- ★ గ్రామాల్లో ఎక్కువ మంది యువత పని లేకుండా ఖాళీగా వున్నారు.
- ★ ఆచార సంప్రదాయాలు మారిపోయాయి.
- ★ విలువలు తగ్గిపోతున్నాయి.
- ★ వినోదాలపై (ఎంటర్‌టైన్‌మెంట్) ఆసక్తి బాగా పెరిగింది.
- ★ చిన్న వయస్సులోనే పెళ్ళిళ్ళు (ప్రేమ వివాహాలు ముఖ్య కారణం)

గరికి నెత్తిపై గాడిద పోర్లాడు (పేను)

★ ఎక్కువ శాతం యువత అయోమయ లేక సంశయ స్థితిలో వుంది.
★ బడి మానివేసిన పిల్లల శాతం పెరుగుతుంది (ఇది సీజనల్‌గా మారుతుంది.)
★ ఎక్కువ మంది నగరాలకు పోతున్నారు
★ పాల్గొనేతత్వం మరియు చలన శక్తి (మొబిలిటీ) పెరిగింది.
★ నాయకులు ఏర్పడుతున్నారు.
★ ఆటలు మరియు క్రీడల్లో పాల్గొంటున్నారు.
★ వలస బాగా పెరిగింది
★ యువతలో నిరాశ / నైరాశ్యం బాగా పెరిగింది.
★ స్వయం - ఉపాధిని ఎక్కువగా ఆశిస్తున్నారు.
★ వ్యవసాయ పనుల్లో పాల్గొనడం లేదు / ఇష్టపడడం లేదు.

పాల్గొనేతత్వం మరియు
చలన శక్తి పెరిగింది.
నాయకులు ఏర్పడుతున్నారు.
ఆటలు మరియు క్రీడల్లో
పాల్గొంటున్నారు.
వలస బాగా పెరిగింది
యువతలో నిరాశ / నైరాశ్యం
బాగా పెరిగింది.
స్వయం - ఉపాధిని
ఎక్కువగా ఆశిస్తున్నారు.

**మహిళలు / యువతులు :**

★ అంతటా నిరాశ / నిస్పృహ నిండిపోయింది.
★ అక్రమ రవాణా / వ్యభిచారం పెరిగింది (స్వచ్ఛందంగా కూడా).
★ వివాహాలు బాగా ఆలస్యం అవుతున్నాయి.
★ ఆచారవ్యవహారాలు, పండుగలు మొ॥ వాటిలో పాల్గొనడం లేదు.
★ ఎక్కువమంది యువతలు అవివాహితులుగా ఉండిపోతున్నారు.
★ ఒంటరి మహిళల సమస్య పెరుగుతుంది.
★ ప్రేమ పెళ్ళిళ్ళు సమస్యలు పెరిగాయి.
★ ఆహార భద్రత పెరిగింది.
★ పౌష్టికాహార లోపం, వ్యాధులు పెరిగాయి (అంతర్గత అలవాట్లు కొంత కారణం).
★ సమావేశాలకు బాగానే హాజరవుతున్నారు.
★ విధాన నిర్ణయాలలో భాగస్వామ్యం పెరిగింది.

**రైతులు :**

★ వ్యవసాయంపై అంతకంతకూ ఆసక్తిని కోల్పోతున్నారు.
★ ఆహార పంటలపై కాకుండా వాణిజ్య పంటలపై ఎక్కువ మొగ్గు చూపుతున్నారు.
★ 'పోడు' వ్యవసాయం తగ్గుతుంది.
★ సగటు వర్షపాతం తక్కువగా ఉండడం వల్ల దిగుబడి తగ్గుతుంది.
★ భూములను ఇతరులకు కౌలుకు ఇవ్వడం బాగా పెరుగుతుంది.
★ వ్యవసాయ పద్ధతుల్లో చాలా మార్పులు వచ్చాయి
★ వలసలు ఎక్కువ అయ్యాయి.
★ వ్యవసాయ పెట్టుబడి పెరిగింది.
★ రహదారి సమీప గ్రామాల్లో సంప్రదాయేతర వృత్తి, వ్యాపకాలు పెరుగుతున్నాయి.



వ్యవసాయంపై
అంతకంతకూ ఆసక్తిని
కోల్పోతున్నారు.
ఆహార పంటలపై కాకుండా
వాణిజ్య పంటలపై
ఎక్కువ మొగ్గు చూపుతున్నారు.
'పోడు' వ్యవసాయం
తగ్గుతుంది. సగటు వర్షపాతం
తక్కువగా ఉండడం వల్ల
దిగుబడి తగ్గుతుంది.
భూములను ఇతరులకు
కౌలుకు ఇవ్వడం
బాగా పెరుగుతుంది.
వ్యవసాయ పద్ధతుల్లో
చాలా మార్పులు వచ్చాయి

★ ఉత్పాదకత తగ్గుతూ ఉంది.

**సంస్థ తన భవిష్యత్తు కార్యక్రమాల్లో తప్పక చేర్చవలసినవున్న ప్రధానాంశాలు :**

★ బాలల హక్కులు

★ పారిశుద్ధ్యం

★ వలస సమస్యలు

★ ఐ.టి.డి.ఎ. / ప్రభుత్వ పథకాలపై అవగాహన

★ వృద్ధుల సమస్యలు

★ మహిళలపై అత్యాచారాలు, సంబంధిత సమస్యలు

★ గనుల త్రవ్వకం, సంబంధిత సమస్యలు

★ ఎయిడ్స్ వ్యాధి

**పారిశుద్ధ్యం**
**వలస సమస్యలు**
**ఐ.టి.డి.ఎ. /**
**ప్రభుత్వ పథకాలపై**
**అవగాహన వృద్ధుల సమస్యలు**
**మహిళలపై అత్యాచారాలు,**
**సంబంధిత సమస్యలు**
**గనుల త్రవ్వకం,**
**సంబంధిత సమస్యలు**

వీటిని ప్రాథమిక స్థాయి చర్చలుగా భావిస్తూ, రాబోయే రెండు, మూడు సమావేశాల్లో వీటిపై మరింతగా సమగ్ర సమాచారాన్ని సేకరించి, భవిష్య ప్రణాళికను రూపొందించుకోవాలని సంస్థ యజమాన్యం నిర్ణయించింది.



**– ఎల్. మల్లిక్**

## చందాదారులుగా చేరండి! పత్రికకు చేయూతనివ్వండి

"మన్నెంలో" పత్రికకు పాఠకులు, సంస్థలు, ఆదివాసీ మిత్రులు, శ్రేయోభిలాషులు చందాదారులుగా చేరి, మా ప్రయత్నానికి ఉండగా నిలబడాల్సిందిగా కోరుతున్నాము. ప్రతిపాదిత సంవత్సర చందా (నాలుగు సంచికలకు) 100 రూపాయలు. ఒక్కొక్క సంచికకు చందా 25 రూపాయలు. మీ చందాలను "పరిచయ్" పేర మనియార్డరు ద్వారా మాత్రమే పంపగలరు. మనియార్డరు ఫారంలో సమాచారం కొరకు ఇచ్చిన స్థలం (Space for Communication)లో మీ చిరునామా (పోస్టల్ అడ్రస్)ను స్పష్టంగా వ్రాయగలరు.

**– పరిచయ్**

**పిల్లి కాలు ఎద్దు తొక్కితే, ఎలుక మీద మీసాలు దువ్వినట్లు**







## బాలల హక్కుల పరిరక్షణతో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన!

బాలల హక్కులలో ప్రధానంగా నాలుగు ముఖ్యమైన హక్కులను పిల్లలకోసం పనిచేసే సంస్థలు ప్రచారం చేస్తుంటాయి. అవి జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు, అభివృద్ధి చెందే హక్కు. బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా రూపుమాపలేకపోవటం వలన ప్రధానమైన ఈ నాలుగు హక్కులకు పిల్లలు దూరమౌతారు. ప్రభుత్వాలు, ఐక్యరాజ్య సమితి 0 నుంచి 18 సంవత్సరములోపు వారందరినీ బాలలుగా గుర్తిస్తోంది.

ఒక మనిషి జీవితంలో పసితనం అనేది ఎంతో ముఖ్యమైన భాగం. ఒక వ్యక్తి బాల్యం ఏ విధంగా గడిచింది అనే అంశం మీద ఆధారపడి ఆ వ్యక్తి భావి జీవితం రూపుదిద్దుకుంటుంది. బాల్యదశలోనే వ్యక్తిత్వ వికాసం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతుంది. చిరునవ్వులు చిందిస్తూ ఆట, పాటలు, చదువుల్లో హాయిగా ఆనందంగా ఎదిగే చిన్నారుల బంగారు బాల్యాన్ని వారికి అందనీయకుండా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు అడ్డం తగులుతూ, వయసుకు మించిన పని భారాన్ని వారిపై మోపి, తమ సొంత లాభం కోసం కొందరు పిల్లల జీవితాలను నాశనం చేస్తున్నారు.

పిల్లల చేత పనిచేయించుట వలన, కఠినమైన శరీరశ్రమ, విశ్రాంతి లేకపోవడం, దుమ్ము, ధూళి, విషవాయువులు మరియు రసాయనాలు సోకటం వల్ల పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుంది. వారి పెరుగుదల, ఆయుః ప్రమాణం బాగా తగ్గిపోతుంది. తల్లిదండ్రులు వీటిపట్ల సరియైన అవగాహన లేక, స్వల్ప సంపాదన కోసం, వారి పిల్లల్ని పనిలోకి పంపుతున్నారు.

పని చేసే పిల్లలలో చాలామంది పిల్లలు ఇళ్ళల్లో అనేక రకాల ఇంటి పనులు అంటే ఇళ్ళు ఊడ్చి శుభ్రపరచడం, అంట్లు, గిన్నెలు తోమడం, తమకంటే చిన్న పిల్లలను ఎత్తుకు మోయడం, మంచినీరు లభ్యం కానిచోట నీటి సరఫరా ఉన్న ప్రదేశాల నుంచి నీళ్ళు మోసుకుని తేవడం, వంటపని, కూరగాయలు తరగడం, వండడం, బజారు నుంచి వస్తువులను తేవడం, ఇతర రకాల పనులు అనేకం చేస్తుంటారు. చాకిరి, వెట్టిచాకిరిగా అంతర్జాతీయ సంఘాలు గుర్తించిన కఠినమైన, హేయమైన పనులలో, బట్టలు ఉతికి ఆరవేయడం, చిన్న పిల్లలను బడికి పంపించడానికి సిద్ధం చేయడం, హొటళ్ళు, టీస్టాల్స్, రోడ్డు ప్రక్క గల రెస్టారెంట్స్, డాబాలలో పనులు మరియు వ్యవసాయం, పశువుల కాపు ఇటుక బట్టీలు, భవన నిర్మాణ పనులు, చేపలవేట, వీధులలో తిరుగుతూ అమ్మకాలు వంటి అనేక పనులు ఉన్నాయి. ఇవి వీరిని వీధి బాలలుగా మార్చి వారి బాల్యాన్ని బలిచేస్తున్నాయి. బాల కార్మికులు పెద్దమొత్తంలో

**ఒక మనిషి జీవితంలో పసితనం అనేది ఎంతో ముఖ్యమైన భాగం. ఒక వ్యక్తి బాల్యం ఏ విధంగా గడిచింది అనే అంశం మీద ఆధారపడి ఆ వ్యక్తి భావి జీవితం రూపుదిద్దుకుంటుంది. బాల్యదశలోనే వ్యక్తిత్వ వికాసం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతుంది. చిరునవ్వులు చిందిస్తూ ఆట, పాటలు, చదువుల్లో హాయిగా ఆనందంగా ఎదిగే చిన్నారుల బంగారు బాల్యాన్ని వారికి అందనీయకుండా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు అడ్డం తగులుతూ, వయసుకు మించిన పని భారాన్ని వారిపై మోపి, తమ సొంత లాభం కోసం కొందరు పిల్లల జీవితాలను నాశనం చేస్తున్నారు.**

పనిచేస్తుండడంతో ఆ మేరకు పెద్దలకు పనులు లభించటం లేదు. స్వార్థపరులైన కొందరు వ్యక్తులు తక్కువ కూలీతో పిల్లలతో పని చేయించుకుంటున్నారు.

ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ ఈ సంవత్సరం సంక్షోభాల నుంచి ఉత్పాతాల నుంచి పిల్లలను రక్షించమని పిలుపునిచ్చింది. నిజానికి సంక్షోభం దిశగా అడుగులు వేస్తున్న నేటి అంతర్జాతీయ, జాతీయ సమాజంలో ముందుగా బాధితులయ్యేది బాలలే. ప్రపంచవ్యాప్తంగా 68 మిలియన్ బాలలు బాలకార్మికులుగా ఉన్నారని ఐఎల్ఓ గుర్తించింది.

యుద్ధాలు, ప్రకృతి భీభత్సాలు ఏర్పడినపుడు ప్రజలు, పిల్లలు బలవంతంగా పేదరికంలోకి నెట్టబడతారని తద్వారా పిల్లలు బాలకార్మికులుగా మారతారని ఐఎల్ఓ ప్రకటించింది. ఈ సంవత్సరం జెనీవా, హనోయ్, మనీలాలో బాలకార్మికులు అనే అంశంపై విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో బాలకార్మిక అంశం ఒక సమస్యగా ఉంది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు సైతం పారిశ్రామికీకరణలో భాగంగా పిల్లలతో పనిచేయించే పరిస్థితులకు అవకాశం కల్పిస్తున్నాయి. 2011లో 215 మిలియన్‌ల బాలకార్మికులు ఉండగా అందులో 115 మిలియన్ల మంది ప్రమాదకరమైన పనులు, వృత్తులలో పనిచేస్తున్న వారేనని తేలింది.

మనదేశంలో మన రాష్ట్రంలో బాలకార్మిక వ్యవస్థ తీరుని గమనిస్తే, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం 1986నకు సవరణలతో 2016 జూలై 29న చైల్డ్ లేబర్ ప్రొహిబిషన్ అండ్ రెగ్యులేషన్ ఎమెండ్‌మెంట్ యాక్ట్ గెజిట్ ద్వారా తీసుకురాబడింది. ఈ చట్టం ప్రకారం బాలలతో ప్రమాదకరమైన పనులు చేయించడం నేరం. ఈ చట్టం ప్రకారం 14 సంవత్సరాలు లోపు ఉన్న వారిని 'బాలలు'గా గుర్తిస్తారు.



ఈ సవరణ చట్టం ప్రకారం బాలలు తమ ఖాళీ సమయంలోనూ, సెలవులలోనూ ప్రమాదకరంకాని, కుటుంబ సంబంధ వ్యాపారాలలో సహాయం చేయవచ్చును. అయితే చట్టంలోని ఈ చిన్న వెసులుబాటుని కొంతమంది తమ స్వార్థం కోసం ఉపయోగించుకొని బాలకార్మిక వ్యవస్థ పెరగడానికి దోహదపడతారని కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఆరోపిస్తున్నాయి. అయితే 14 సం. నుంచి 18 సం.లోపు వారిని కూడా అడాలసెంట్స్ (టీనేజర్స్)గా ఇందులో చేర్చడం ముదావహం. ఈ చట్టం ప్రకారం కళారంగంలో, (డాన్స్, సింగర్స్, యాక్టర్స్‌గా) పనిచేస్తున్న పిల్లలను కూడా చేర్చారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 24 ప్రకారం 14 సం.లోపు పిల్లలు ఎవరికీ ఉద్యోగాలు ఇవ్వడం కానీ, ఫ్యాక్టరీలు, గనులు ఇతర ప్రమాదకర పనులలో వారి చేత శారీరక శ్రమ చేయించడంగానీ చేయకూడదు. బాలబాలికలను పనిలోనికి తీసుకుంటే రూ. 20,000 వరకూ జరిమానా మరియు జైలు శిక్ష విధించబడుతుంది. ప్రభుత్వ ఉద్యోగులు పిల్లలను ఏరకమైన పనిలో పెట్టుకున్నను ఎ.పి.సివిల్ సర్వీసెస్ (కాండక్టు) రూల్సు 1964 ప్రకారం శిక్షార్హులు. అలాగే బాలలను ఏరకమైన పనిలో పెట్టుకున్నా కనీస వేతనాల చట్టం 1948 క్రింద యజమానులు శిక్షార్హులు.

చదువుకోవడం బాలల హక్కు, బాలలు ఉండాల్సింది బడిలో మాత్రమే పనిలోకాదు. అందుకే బడికిరాని పిల్లలకు మరియు బడిలో చేరి మానివేసిన పిల్లలకు విద్యను అందించాలి. బాల కార్మికులను తిరిగి బడులలో చేర్చాలి. ఆడుతూ పాడుతూ చదువుకునే వాతావరణాన్ని బడిలో కల్పించాలి. పిల్లలు రోజూ బడికి సక్రమంగా హాజరు కాకపోతే బాలకార్మికులుగా మారతారు. జ్ఞానం (తెలివి) అభివృద్ధి జరగదు, ఉచిత నిర్భంద విద్య బాలల హక్కు చట్టం, 2009 ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాల పిల్లలందరు, పాఠశాలల్లో ఎలిమెంటరీ (1 నుంచి 8 తరగతులు) విద్య పొందే హక్కు



ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ ఈ సంవత్సరం సంక్షోభాల నుంచి ఉత్పాతాల నుంచి పిల్లలను రక్షించమని పిలుపునిచ్చింది. నిజానికి సంక్షోభం దిశగా అడుగులు వేస్తున్న నేటి అంతర్జాతీయ, జాతీయ సమాజంలో ముందుగా బాధితులయ్యేది బాలలే. ప్రపంచవ్యాప్తంగా 68 మిలియన్ బాలలు బాలకార్మికులుగా ఉన్నారని ఐఎల్ఓ గుర్తించింది.

ఈ సవరణ చట్టం ప్రకారం బాలలు తమ ఖాళీ సమయంలోనూ, సెలవులలోనూ ప్రమాదకరంకాని, కుటుంబ సంబంధ వ్యాపారాలలో సహాయం చేయవచ్చును. అయితే చట్టంలోని ఈ చిన్న వెసులుబాటుని కొంతమంది తమ స్వార్థం కోసం ఉపయోగించుకొని బాలకార్మిక వ్యవస్థ పెరగడానికి దోహదపడతారని కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఆరోపిస్తున్నాయి.

**గుండ్రంగా ఉంటుంది కానీ రాయి కాదు, నురగ వస్తుంది కానీ సబ్బు కాదు, ఏమిటది? (కుంకుడుకాయ)**

కలిగి ఉంటారు.

ఈ నేపథ్యంలో పాఠశాలల్లో పిల్లలు తక్కువగా ఉన్నారన్న కారణంగా ప్రభుత్వం గత సంవత్సరం నాలుగువేల పాఠశాలలను, ఈ సంవత్సరం మరికొన్ని వేల పాఠశాలలను క్రమబద్దీకణ పేరుతో మూసివేస్తోంది. సుదూరంగా ఉన్న పాఠశాలలకు వెళ్ళలేక పిల్లలు బాలకార్మికులుగా మారే ప్రమాదం పొంచివుంది.

## కార్టూన్ల ద్వారా బాలల హక్కులపై అవగాహన

వృత్తిరీత్యా కార్టూనిస్ట్ అయిన వ్యాసకర్త తన వ్యంగ చిత్రాల (కార్టూన్ల)ను సాధనంగా చేసుకొని సమాజంలో బాలల హక్కుల పరిరక్షణపై అవగాహనను తన వంతు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా బాలలకు గల జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, ప్రాథమిక విద్యను పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, వెట్టి చాకిరి నుండి విముక్తి పొందే హక్కు వంటి అంశాలపై వ్యంగ చిత్రాలను రూపొందించడంతో పాటు ఈ అంశాలపై బాలబాలికలకు బొమ్మలు చిత్రించడంపై శిక్షణలను నిర్వహిస్తున్నారు.

బాలల హక్కులకు విఘాతాలు, మిస్సింగ్ చిల్డ్రన్, బాలలపై అఘాయిత్యాలు వంటివి జరిగినప్పుడు వాటిని తన బొమ్మల ద్వారా నిరసిస్తూ, తక్షణ చర్యలపై పెద్దలకు, ప్రభుత్వాలకు తెలియజెప్పే ప్రయత్నాలు కూడా నిరంతరంగా చేస్తూ ఉన్నారు. బాలల హక్కుల పట్ల ప్రచారం కోసం విద్యావేత్తలు, ప్రముఖ సామాజిక సేవకులను ఆహ్వానించి బొమ్మలతో అవగాహన సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు తరచూ ఏర్పాటు చేస్తున్నారు. బాలల హక్కులపై కార్టూన్ల పోటీ నిర్వహించి, విజేతలకు బహుమతులు కూడా అందజేస్తుంటారు. దీనిలో భాగంగా మే 25, 2017 తేదిన విశాఖపట్నంలోని ద్వారకనగర్‌లోని పౌర గ్రంధాలయంలో విశాఖ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ మరియు పవర్ స్వచ్ఛంద సంస్థల సంయుక్తత సహకారంతో 'బాలల హక్కులపై కార్టూన్లతో అవగాహన' కార్యక్రమాన్ని 50 మంది బాలబాలికలతో నిర్వహించారు.



గ్రామీణ ప్రాంతాలలో వలసలు పెరగడం ముఖ్యంగా పెద్దలు పిల్లలను కూడా తమతో పాటు నిర్మాణరంగంలో పనులకు తీసుకువెళ్ళడం, ఉత్తరాంధ్ర ప్రాంతాలలో ఇటుక బట్టీలలో పనిచేయడం, అలాగే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో పిల్లలు పశువుల కాపర్లుగా ఉండటం, గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలు సుదూర ప్రాంతాలలో ఉండటం వల్ల బడి మానివేయడం, మైనింగ్ వంటివి బాలకార్మికులు పెరగడానికి కారణమవుతున్నాయి. చత్తీస్ఘడ్, ఒరిస్సా, జార్ఖండ్ వంటి ప్రాంతాల నుంచి పిల్లలను తీసుకువచ్చి అపార్ట్‌మెంట్‌లలో పనికి నియమించుకునే సంస్కృతి పెరుగుతోంది. డొమెస్టిక్ చైల్డ్ లేబర్ సంఖ్య పెరుగుతోందని ఈ రంగంలో పనిచేసే స్వచ్ఛందసంస్థల సర్వేలు చెబుతున్నాయి.

బాలకార్మిక పాఠశాలలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించటం, బాలకార్మికులకు పునరావాసం, చట్టం ఉల్లంఘించిన వారికి జరిమానాలను విధించడం, నిరంతర అవగాహన, చైతన్య కార్యక్రమాల ఏర్పాటుతో పాటు బాలల హక్కుల పరిరక్షణలో అందరూ జాగురూకులై ఉండడం అవసరం. అపుడే బాలకార్మిక వ్యవస్థను పూర్తి స్థాయిలో నిర్మూలించగలం.



(జూన్ 12 అంతర్జాతీయ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా)

**హరి వెంకట్**, సామాజిక కార్యకర్త
సెల్ - 9866084124





## వాటర్‌షెడ్ కార్యక్రమాల్లో ఆర్ట్స్ సంస్థ

ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ శ్రీకాకుళం జిల్లా, పెద్దపేట ప్రధాన కార్యాలయంగా ఆదివాసీల అభివృద్ధి కోసం గత 25ఏళ్ళుగా పని చేస్తుంది. వివిధ కార్యక్రమాల్లో భాగంగా వాటర్ షెడ్ కార్యక్రమాల అభివృద్ధికి జిల్లాలో ముఖ్యంగా సీతంపేట మండలంలో సంస్థ ఒక క్రియాశీలక పాత్ర పోషిస్తుంది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహకారంతో సమగ్ర నీటి యాజమాన్య కార్యక్రమాన్ని సంస్థ 2013 నుండి అమలు చేస్తుంది. మొత్తం 11 పంచాయితీల్లోని 117 గ్రామాల్లో సుమారుగా 4,970 హెక్టార్లలకు సంబంధించి సవివరమైన ప్రాజెక్టు నివేదిక (డి.పి.ఆర్.)ను రూపొందించి, అమలు చేస్తుంది.

> సాధారణంగా వాటర్‌షెడ్ ప్రాంతంలో పడే ప్రతిఒక్క వర్షపు చినుకునూ ఒడిసిపట్టి అదే ప్రాంతంలో ఇంకిపోయేలా చేయడం కోసం, ఎక్కడికక్కడే అడ్డుకట్టలు కట్టి ఏమాత్రం వర్షం కురిసినా ఆ వర్షపు నీరు మొత్తం అక్కడే భూమిలో ఇంకేలా చేస్తారు. ఇందులో భాగంగా కొండలు, కొండవాలు ప్రాంతాల్లో పై నుంచి వచ్చే నీటిని భూగర్భ జలంగా మార్చే ప్రయత్నం జరుగుతుంది. చెక్‌డ్యామ్‌లు, ఊట చెరువుల నిర్మాణంతో నీటి నిల్వ ప్రక్రియను, అలాగే వాగులు, వంకల వెంట మొక్కలు, రకరకాల చెట్ల పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షణ, వర్షాపాతాన్ని పెంచే కార్యక్రమాలు చేపట్టబడతాయి.

### వాటర్‌షెడ్ యాజమాన్యం ఉద్దేశ్యం

వర్షాభావ ప్రాంతాల్లో నిర్దిష్ట పద్దతుల్లో వాననీటిని సంరక్షించి, భూగర్భ జలాలను పెంచడం వాటర్‌షెడ్ పథకం ముఖ్య ఉద్దేశం. సాధారణంగా వాటర్‌షెడ్ ప్రాంతంలో పడే ప్రతిఒక్క వర్షపు చినుకునూ ఒడిసిపట్టి అదే ప్రాంతంలో ఇంకిపోయేలా చేయడం కోసం, ఎక్కడికక్కడే అడ్డుకట్టలు కట్టి ఏమాత్రం వర్షం కురిసినా ఆ వర్షపు నీరు మొత్తం అక్కడే భూమిలో ఇంకేలా చేస్తారు. ఇందులో భాగంగా కొండలు, కొండవాలు ప్రాంతాల్లో పై నుంచి వచ్చే నీటిని భూగర్భ జలంగా మార్చే ప్రయత్నం జరుగుతుంది. చెక్‌డ్యామ్‌లు, ఊట చెరువుల నిర్మాణంతో నీటి నిల్వ ప్రక్రియను, అలాగే వాగులు, వంకల వెంట మొక్కలు, రకరకాల చెట్ల పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షణ, వర్షాపాతాన్ని పెంచే కార్యక్రమాలు చేపట్టబడతాయి.

వాటర్‌షెడ్ పథకం క్రింద నీటి నిలువ కుంటలు, చెక్‌డ్యామ్‌లు, పొలాల నుంచి మట్టి కొట్టుకుపోకుండా అడ్డుగా రాతి కట్టలు, రోడ్లకు ఇరువైపులా మొక్కలు పెంపకం, కందకాల తవ్వకం, ఊటకుంటలు, వాగుల్లో నీటి నిల్వకు కుంటలు, ఇంకుడు గుంతలు, రైతువారీ కుంటల త్రవ్వకం వంటి కార్యక్రమాలు సంస్థ చేపడతుంది. చేపట్టిన పనులపై ఆయా గ్రామాల్లో సామాజిక తనిఖీ సభలు నిర్వహించబడతాయి.

ప్రాజెక్టులో భాగంగా సంస్థాగత ఏర్పాట్లు, ప్రజా సంస్థలను బలోపేతం చేయడం,

**బిచ్చగాడ్ని పొమ్మన్నా అత్త చెప్పాలి, కోడలు పంపాలి**

సహజ వనరుల అభివృద్ధి మరియు సద్వినియోగం, భూసార సంరక్షణ, భూముల సమర్థవంతమైన వినియోగం ద్వారా వ్యవసాయ మరియు పశుగణ ఉత్పాదకతల పెంపు, గ్రామీణ సుస్థిర జీవనోపాదుల కల్పన, ప్రత్యామ్నాయ జీవనోపాదులు పెంపుదల, పర్యావరణ పరిరక్షణ వంటి ఎన్నో అంశాల్లో ప్రజా భాగస్వామ్యంతో మంచి కృషి జరిగింది.

**వాటర్‌షెడ్ కార్యక్రమ ఫలితాలు**

- **గ్రావిటేషన్ ఫ్లో (Gravitation Flow)** – ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు ప్రాదేశిక ప్రాంతంలో మొత్తం 7 పంచాయితీల్లోని 12 గ్రామాలు – రసూల్ పేట, మెట్టుగూడ, కిరప, పనసగూడ, బంగిగూడ, తదితర గ్రామాల్లో 1300 కుటుంబాలకు పైపులు, వాటర్ ట్యాంకులు అందించబడ్డాయి. ఆయా గ్రామాల్లో చాలా వరకూ త్రాగు నీటి కొరత అధిగమించబడింది.

- **కాంటూరు కందకాలు** – ఈ పథకం పరిధిలో గల 3 పంచాయితీల్లో 3 లక్షల వ్యయంతో సుమారుగా 205 హెక్టార్ల భూమిలో కాంటూరు కందకాలు నిర్మించబడ్డాయి. దీనివల్ల కొండ మీద భూముల్లో తేమ శాతం పెరిగి, వాటిలోని జీడి తోటల దిగుబడి బాగా పెరిగింది. ఎకరాకు 50 కేజీల చొప్పున దాదాపు 80 మంది ఆదివాసీ రైతులకు అధిక దిగుబడి లభించింది.

- **నీటి నిల్వ కందకాలు** – ప్రాజెక్టు పరిధిలోని ఒక పంచాయితిలో 10వేల రూపాయల ఖర్చుతో సుమారుగా 3 హెక్టార్లలో నీటి నిల్వ కందకాలు త్రవ్వబడ్డాయి. ఫలితంగా చుట్టుప్రక్కల భూముల్లో తేమ శాతం ఇంతకు ముందుకంటే పెరిగినట్లు కనిపిస్తుంది.

- **ఊట చెరువులు** – వాటర్‌షెడ్ పరిధిలో గల 4 పంచాయితీల్లోని 10 గ్రామాల్లో 18 లక్షల వ్యయంతో ఊట చెరువులు ఏర్పాటు చేయబడ్డాయి. దీనివల్ల నిరుపయోగంగా పడివున్న భూమి దాదాపు 180 ఎకరాలు సాగులోకి రావడంతో పాటు ఎకరాకు 25 బస్తాల వరకూ దిగుబడి లభిస్తుంది. దీని క్రింద అభివృద్ధి చేయబడిన భూముల్లో గిరిజనులు రకరకాల పంటలు పండిస్తున్నారు. అంతేకాకుండా 15000 క్యూబిక్ మీటర్ల పరిధిలో నీటిని నిల్వ చేయడం వల్ల భూగర్భ జలాలు పెరిగాయి. దీని వలన 300 మంది వరకూ గిరిజన రైతులు ఉపాధి పొందుతున్నారు.

- **రాతికట్టడాలు** – 'పరిగెత్తే నీటిని నడిపించే కార్యక్రమం' క్రింద 45వేల ఖర్చుతో సుమారు 5 హెక్టారుల్లో రాతికట్లు కట్టించబడ్డాయి. దీనివల్ల చుట్టుప్రక్కల భూములు కోతకు గురికాకుండా పరిరక్షించబడ్డాయి. అలాగే అక్కడ నిల్వ ఉన్నటువంటి సారవంతమైన మట్టిని రైతులు తమ జీడి తోటలకు ఎరువుగా వాడుకోవడం వల్ల దాదాపు 10 మంది రైతులకు అధిక ఆదాయం సమకూరింది, వారి జీవనోపాధి మెరుగుపడింది.



**బి. శంకరరావు**
సెల్ : 8985624689

**కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు ప్రాదేశిక ప్రాంతంలో మొత్తం 7 పంచాయితీల్లోని 12 గ్రామాలు – రసూల్ పేట, మెట్టుగూడ, కిరప, పనసగూడ, బంగిగూడ, తదితర గ్రామాల్లో 1300 కుటుంబాలకు పైపులు, వాటర్ ట్యాంకులు అందించబడ్డాయి.**

**వాటర్‌షెడ్ పరిధిలో గల 4 పంచాయితీల్లోని 10 గ్రామాల్లో 18 లక్షల వ్యయంతో ఊట చెరువులు ఏర్పాటు చేయబడ్డాయి. దీనివల్ల నిరుపయోగంగా పడివున్న భూమి దాదాపు 180 ఎకరాలు సాగులోకి రావడంతో పాటు ఎకరాకు 25 బస్తాల వరకూ దిగుబడి లభిస్తుంది.**



## ఆదివాసీలకు ప్రత్యేక జిల్లాలు

తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన నూతన జిల్లాల ఏర్పాటు, మండలాల పునరేకీకరణ షెడ్యూల్ ప్రాంతాలను ఛిన్నాభిన్నం చేస్తూ ఆదివాసీల స్వయంపాలన హక్కును కాలరాసే విధంగా ఉన్నది. ఆంధ్రప్రదేశ్ జిల్లాల ఏర్పాటు చట్టం - 1976 కింద జరుగుతున్న ప్రస్తుత కసరత్తు భారత రాజ్యాంగం ఐదవ షెడ్యూల్ కింద ఆదివాసీ ప్రాంత పాలన, పరిపాలన కోసం పొందుపర్చిన నిబంధనలను ఉల్లంఘించేదిగా ఉన్నది.

**ఆంధ్రప్రదేశ్ జిల్లాల ఏర్పాటు చట్టం 1976 మౌలిక లక్ష్యం రెవెన్యూ పాలన, ప్రజలకు పాలనా కేంద్రాలు అందుబాటులో ఉంచడమే. అందువల్లనే భౌగోళిక, అలాగే జనాభా ప్రాతిపదికన మండలాలు, జిల్లాల ఏర్పాటును చట్టం సూచిస్తుంది. అయితే షెడ్యూల్ ప్రాంతాలు ఉన్న జిల్లాల ఏర్పాటులో ఈ సూత్రీకరణ రాజ్యాంగ నియమాలకు విరుద్ధం. ఐదవ షెడ్యూల్ రాజ్యాంగ మౌలిక చట్రం, షెడ్యూల్ ప్రాంత ఇతర చట్టాలకు లోబడే జిల్లాల ఏర్పాటు కావలసి ఉంది.**

ఆంధ్రప్రదేశ్ జిల్లాల ఏర్పాటు చట్టం 1976 మౌలిక లక్ష్యం రెవెన్యూ పాలన, ప్రజలకు పాలనా కేంద్రాలు అందుబాటులో ఉంచడమే. అందువల్లనే భౌగోళిక, అలాగే జనాభా ప్రాతిపదికన మండలాలు, జిల్లాల ఏర్పాటును చట్టం సూచిస్తుంది. అయితే షెడ్యూల్ ప్రాంతాలు ఉన్న జిల్లాల ఏర్పాటులో ఈ సూత్రీకరణ రాజ్యాంగ నియమాలకు విరుద్ధం. ఐదవ షెడ్యూల్ రాజ్యాంగ మౌలిక చట్రం, షెడ్యూల్ ప్రాంత ఇతర చట్టాలకు లోబడే జిల్లాల ఏర్పాటు కావలసి ఉంది. ఐదవ పంచవర్ష ప్రణాళిక (1974-1979) కాలంలో ఆదివాసీల సత్వర సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం గిరిజన ఉప ప్రణాళిక తీసుకురావడం జరిగింది.

షెడ్యూల్ ప్రాంతాలకు చేరువలో అనేక అధిక గిరిజన జనాభా గల గ్రామాలు ఉన్నట్లు అప్పటి సర్వేలో తేలింది. వాటి అభివృద్ధిలో భాగంగా గిరిజన ఉపప్రణాళిక రూపొందించడం కూడా జరిగింది. అటువంటి గ్రామాలను షెడ్యూల్ గ్రామాలుగా ప్రకటించాల్సిన ఆవశ్యకతను కేంద్రప్రభుత్వం గుర్తించింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానుకూలంగా 1976లో భారత రాజ్యాంగ సవరణ తీసుకువస్తూ ఐదవ షెడ్యూల్ కింద షెడ్యూల్ ప్రాంతాల విస్తరణను పెంచే అధికారం రాష్ట్రపతికి ఉంది. 1994లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన భూరియా కమిటీ కూడా షెడ్యూల్డ్ ప్రాంతాలలో గిరిజన ఉప ప్రణాళిక ప్రాంతాలలో గల గ్రామాలను కలుపుతూ షెడ్యూల్డ్ గ్రామాల పునరేకీకరణ జరపాలని సిఫార్సు చేసింది. దాంతోనే ఆదివాసీల స్వయంపాలన సాధ్యపడుతుందని అభిప్రాయపడింది. భూరియా కమిటీ సిఫార్సుల అనంతరం

చక్కటి కొమ్మ మీద కొక్కెర గుడ్డు పెట్టింది? (సజ్జకంకి)

దేశంలో షెడ్యూల్డ్ ప్రాంతాలలో స్థానిక పాలనను ఉద్దేశించి పంచాయతీ విస్తరణ చట్టం 1996 (పెసా చట్టం)ను కేంద్రప్రభుత్వం తీసుకువచ్చింది. పెసా చట్టం భారత రాజ్యాంగం 243 అధికరణలో భాగంగా ఉద్భవించింది. అందువల్లనే 'పెసా' చట్టాన్ని రాజ్యాంగ చట్టంగా పేర్కొంటారు. షెడ్యూల్డ్ ప్రాంతాలలో భారత రాజ్యాంగం ఆరవ షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా ఆదివాసీల స్వయం పాలన సూచించే విధంగా జిల్లా, గ్రామ కౌన్సిల్ ఏర్పాటుచేయాలని 'పెసా' చట్టం షెడ్యూల్ ప్రాంతాలు గల అన్ని రాష్ట్రాలను ఆదేశించింది.

రాజ్యాంగ స్ఫూర్తి, నియమాలకు భిన్నంగా షెడ్యూల్ మండలాలు, గిరిజన ఉపప్రణాళిక మండలాలు మైదాన ప్రాంత మండలాలతో కలిపి నూతన జిల్లాల ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం పూనుకోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. ఆదివాసీల స్వయంపాలన హక్కును శాశ్వతంగా సమాధి చేయడమే అవుతుంది.

తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో సుమారు 1165 షెడ్యూల్డ్ గ్రామాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు జరిగిన కసరత్తులో భాగంగా తెలంగాణ షెడ్యూల్డ్ ప్రాంతాలలో గిరిజన అధిక జనాభా గల సుమారు 247 గ్రామాలను గుర్తించి వాటిని ప్రకటించాల్సిందిగా కోరుతూ అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదనలను కేంద్రానికి 2012లో పంపించింది. తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత మరొకసారి ప్రతిపాదిత జాబితాను నిర్దేశిత రూపంలో పంపించవలసిందిగా కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. తెలంగాణ ప్రభుత్వం 2015లో కేంద్ర గిరిజన సంక్షేమ శాఖకు ప్రతిపాదనలు పంపించింది. ఐదవ షెడ్యూల్ కింద 247 గిరిజన గ్రామాలను షెడ్యూల్డ్ ప్రాంతాలలో కలపటం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది. (ఫైల్ నెం. 18014/2014). తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనల ప్రకారం ఖమ్మం జిల్లాలో షెడ్యూల్డ్ ప్రాంతాలలో రెండు మండలాలు, మూడు గిరిజన గ్రామాలు, వరంగల్ జిల్లాలో ఏడు గిరిజన ఉప ప్రణాళిక మండలాలు, 76 గిరిజన గ్రామాలు ప్రస్తుత షెడ్యూల్డ్ ప్రాంతాలకు కలిపేందుకు, అలాగే 27 అదనపు మండలాలు 164 గిరిజన గ్రామాలు ఆదిలాబాద్ జిల్లా షెడ్యూల్డ్ ప్రాంతాలలో విలీనం చేయడానికి మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు మండలాలు, నాలుగు గిరిజన గ్రామాలు షెడ్యూల్డ్ ప్రాంతాలకు చేర్చేందుకు ఉద్దేశించబడినవి.

అయితే ఖమ్మం జిల్లా షెడ్యూల్డ్ ప్రాంత మండలాలు, గిరిజన ఉపప్రణాళిక మండలాలను అశాస్త్రీయంగా చీల్చి, నూతన జిల్లా కొత్తగూడెంలో కొన్ని గ్రామాలు వరంగల్ జిల్లా ప్రతిపాదిత భూపాలపల్లిలో కొన్ని మహబూబాబాద్ జిల్లాల్లో మరికొన్ని గ్రామాలను కలపాలని తెలంగాణ ప్రభుత్వం చూస్తుంది. అలాగే ఆదివాసీలు అధికంగా ఉన్న ఆసిఫాబాద్ మండలాలను ప్రతిపాదిత కొమరం భీమ్ జిల్లా పేరుతో మైదాన ప్రాంత మంచిర్యాల్ రెవెన్యూ డివిజన్‌తో కలిపి మొత్తం ఆదిలాబాద్ ఏజెన్సీ ప్రాంతాన్ని, ఆదివాసీలను ఛిద్రం చేయాలని చూస్తుంది. గత ప్రభుత్వ ప్రతిపాదనలకు తిలోదకాలు ఇచ్చి నూతన జిల్లాల ఏర్పాటు పేరుతో ఆదివాసీల సామాజిక, సంప్రదాయ సాంస్కృతిక జీవనాన్ని ఛిద్రం చేస్తూ మైదాన ప్రాంతాలతో గిరిజన గ్రామాలను కలిపే ప్రస్తుత ప్రభుత్వ ప్రయత్నం కృత్రిమంగా ఆదివాసీలను మైనారిటీలుగా చేయడమే కాకుండా మైదాన ప్రాంతం వారి పెత్తనం, నియంత్రణ ఆదివాసీలపై పెంచడమే అవుతుంది.



రాజ్యాంగ స్ఫూర్తి, నియమాలకు భిన్నంగా షెడ్యూల్ మండలాలు, గిరిజన ఉపప్రణాళిక మండలాలు మైదాన ప్రాంత మండలాలతో కలిపి నూతన జిల్లాల ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం పూనుకోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. ఆదివాసీల స్వయంపాలన హక్కును శాశ్వతంగా సమాధి చేయడమే అవుతుంది.

గత ప్రభుత్వ ప్రతిపాదనలకు తిలోదకాలు ఇచ్చి నూతన జిల్లాల ఏర్పాటు పేరుతో ఆదివాసీల సామాజిక, సంప్రదాయ సాంస్కృతిక జీవనాన్ని ఛిద్రం చేస్తూ మైదాన ప్రాంతాలతో గిరిజన గ్రామాలను కలిపే ప్రస్తుత ప్రభుత్వ ప్రయత్నం కృత్రిమంగా ఆదివాసీలను మైనారిటీలుగా చేయడమే కాకుండా మైదాన ప్రాంతం వారి పెత్తనం, నియంత్రణ ఆదివాసీలపై పెంచడమే అవుతుంది.

అందువల్ల ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం పంపిన షెడ్యూల్డ్ ప్రాంత పునరేకీకరణ గిరిజన గ్రామాల ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకుని, ప్రస్తుత షెడ్యూల్డ్ మండలాలతో కలిపి నాలుగు లేదా అంతకన్నా ఎక్కువ షెడ్యూల్డ్ జిల్లాలు ఏర్పాటు చేసి, పెసా చట్టం ఆదేశించిన విధంగా ఆదివాసీల స్వయంపాలన కోసం చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఆదివాసజీల జీవనం, హక్కులు మృగమయ్యే ప్రమాదం ఉంది.



(ఆంధ్రజ్యోతి సౌజన్యంతో....)

**డా॥ పల్లా త్రినాథరావు**
న్యాయవాది, 9618296682


# భూమిక



(కేవలం ఫోన్ ద్వారానే)

**సమస్యల్లో ఉన్న స్త్రీలు**
**సలహా, సమాచారం కోసం**
**సంప్రదించండి** **1800 425 2908**

Our cause is supported by OXFAM


మనసు కుదిరితే మల్లి, మనసు కుదరకున్న ఎల్లి




## వార్తలు - విశేషాలు

# తూర్పు గోదావరి జిల్లాలో ఎఫ్.ఆర్.ఎ. అమలుపై సి.బి.ఒ.ల సమీక్షా సమావేశం

అటవీ హక్కుల గుర్తింపు చట్టం, 2006 అమలులో రాష్ట్ర అధికార యంత్రాంగ వైఫల్యంపై రాష్ట్రంలోని ఏజన్సీ ప్రాంతమంతటా ఆదివాసీలు, ఇతర లబ్ధిదారులు అందరిలో నెలకొని ఉన్న అసంతృప్తి, వివిధ సమస్యల దృష్ట్యా అటవీ హక్కుల చట్టాన్ని అమలు పర్చాలి – అడవులపై ఆదివాసీల హక్కులను గౌరవించాలనే నినాదంతో జూన్ 12, 2017 తేదిన నూతన రాజధాని విజయవాడలో గత మూడు దశాబ్దాలుగా ఆదివాసీల సంక్షేమం కోసం పనిచేస్తున్న సామాజిక కార్యకర్త శ్రీ పి.ఎస్. అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరుప తలపెట్టిన రాష్ట్ర స్థాయి సదస్సు సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా ఆదివాసీ సంఘాల సమాఖ్య (సి.బి.ఒ.ల) నాయకులు మరియు సభ్యులతో 'పరిచయ్' ఒక ముందస్తు సమావేశం నిర్వహించింది.

సమావేశంలో పాల్గొన్న సభ్యులు తమ చర్చల్లో, జిల్లాలో అటవీ హక్కుల గుర్తింపు చట్టం అమలు విషయంలో అధికారులకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, ఆదివాసీలు పెట్టుకొనే వ్యక్తిగత, ఉమ్మడి క్లైమ్స్ ఎక్కడా పరిష్కారం కావడం లేదని, చాలా చోట్ల అసలు సర్వే



చేపట్టకుండా తాత్సారం చేస్తున్నారని, ఎక్కడైనా పట్టాలు మంజూరుచేసినా అవి ఎన్నో తప్పుల తడకలుగా ఉన్నాయని, చాలా సార్లు పట్టాల్లో చూపే విస్తీర్ణానికి, వాస్తవంగా ఆదివాసీలు సాగు చేస్తున్న విస్తీర్ణానికి పొంతన ఉండడం లేదని, వాస్తవ సాగు ఎకరాల్లో ఉంటే, పట్టాల్లో మాత్రం సెంటుల్లో ఉంటుందని, చట్టం ప్రకారం మంజూరు చేయాల్సిన గరిష్ఠ భూమిని కేటాయించిన దాఖలాలు ఎక్కడా లేవని, ఫలితంగా ఆదివాసీలు అటవీ శాఖ నుండి నిత్యం ఎన్నో సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని, ఎవరికి చెప్పుకోవాలో, ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో నేడు ఆదివాసీలు ఉన్నారని ఇలా ఎన్నో చేదు అనుభవాలు బయటకువచ్చాయి. ఇటువంటి పరిస్థితుల్లో పరిష్కారానికి గట్టి ఐక్య పోరాటం ఒక్కటే తరుణోపాయమని గ్రామస్థాయి సంఘాలు తీర్మానించాయి.

ఇందుకు మొదటి ప్రయత్నంగా 'ఛలో విజయవాడ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సభ్యులు భావించారు. ఈ సమావేశం అడ్డతీగల లయ సంస్థ కార్యాలయంలో గత ఏప్రిల్ 28వ తేదిన జరిగింది. దీనికి ఆదివాసీ మహిళా సంఘం, వనజా (వన నారీ జాగృతి), గిరిజన చైతన్య సంఘం, నాట్వాన్ సంఘం, వనమూలికా వైద్యుల సంఘం, లయ సంస్థ మరియు ఇతర యువజన సంఘాల నుండి మొత్తం 15 మంది సభ్యులు హాజరయ్యారు. జూన్ 12వ తేదిన అటవీ హక్కుల చట్టం అమలు కొరకు నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి సదస్సు గురించి చుట్టు ప్రక్కల 30 ఆదివాసీ గ్రామాల్లో కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని సమావేశం తీర్మానించింది.



**పరిచయ్ విభాగం,** తూర్పు గోదావరి జిల్లా

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం

పర్యావరణాన్ని పరిరక్షించాలని శ్రీ ఎమ్.డి. వాసుదేవన్ డి.డి.ఎమ్. (నాబార్డు) వారు జూన్ 12, పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తెలిపారు. ఆర్ట్స్ సంస్థ పెద్దపేటలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు తమ విధిగా మొక్కలు నాటాలని, నాటిన మొక్కలకు నీటి సౌకర్యాన్ని కల్పించి మొక్కల పెంపకం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించాలని, తక్కువ నీటితో పండించే పంటలు, చిరుధాన్యాలను ప్రోత్సహించి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకొని భవిష్యత్ తరాలకు సురక్షితమైన వాతావరణాన్ని ఒక బహుమతిగా ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి ప్రమీల పి.డి. గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేల కొలదీ మొక్కలు నాటుతున్నప్పటికీ వాటిని సంరక్షించువారు కరువయ్యారని కనుక ప్రజల భాగస్వామ్యంతో మొక్కలను అభివృద్ధి చేయాలని, అటవీ ఫలసాయ మొక్కలు వేసి సుస్థిరమైన ఆదాయం పొందాలని అన్నారు. ఆత్మ (ATMA) సహకారంతో వీరఘట్టం మండలం రైతులకు చిరుధాన్యాల విత్తనాలను పంపిణీ చేసారు. శ్రీ కె. చిన్నంనాయుడు (కృషి విజ్ఞాన కేంద్రం) మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో రసాయనిక మందుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతిలో పంటలు పండించాలని, నాడప్ మరియు వర్మీ కంపోస్టులను వినియోగించాలని, మొక్కలు పెంచడం వలన అవి ఆక్సిజన్ విడిచి, కార్బన్-డై-ఆక్సైడ్‌ను గ్రహించడం ద్వారా మానవ మనుగడుకు దోహదపడుతున్నాయని వివరించారు. ఆర్ట్స్ డైరక్టర్, శ్రీ ఎన్. సన్యాసిరావు మాట్లాడుతూ ఆర్ట్స్ సంస్థ 'మాతోట', వాటర్‌షెడ్ కార్యక్రమాల ద్వారా ప్రజలకు వేల మొక్కలను అందించి, తద్వారా వారి ఆదాయమార్గాలు పెంపొందించగలిగిందని చెప్పారు. ప్రకృతి సంరక్షణకు, వన సంరక్షణ తప్పనిసరని పిలుపునిచ్చారు. జీవనోపాదుల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలతో తయారుచేసే ఉత్పత్తులపై శిక్షణ పొందిన మహిళలకు ఈ సందర్భంగా సర్టిఫికేట్స్ అందించడమైంది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, మహిళలు పాల్గొన్నారు.





## జల సంరక్షణ చైతన్య కార్యక్రమం

నాబార్డు సహకారంతో ఆర్ట్స్ సంస్థ 'జల సంరక్షణ చైతన్య కార్యక్రమం' పేరుతో నీటి సంరక్షణ పద్ధతులపై శ్రీకాకుళం జిల్లాలోని మూడు మండలాలు, బూర్జ, సీతంపేట మరియు వీరఘట్టం మండల్లాలోని ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. ముందుగా ఆయా గ్రామాల్లోని సహజ వనరుల నిర్వహణకు ప్రజా భాగస్వామ్యంతో వనరుల పటాన్ని తయారు చేసి, గ్రామస్థాయి ప్రణాళికలను రూపొందిస్తుంది. తరువాత ఆయా ప్రభుత్వ శాఖల సమన్వయంతో వాటిని అమలుకు కృషి చేస్తుంది. ముఖ్యంగా ఉపాధి హామి పథకం, నీటి పారుదల శాఖ మరియు వ్యవసాయ శాఖలతో కలసి గ్రామస్థాయిలో ప్రజా ప్రణాళికల అమలుకు దోహదపడుతుంది. జల సంరక్షణ ఆవశ్యకతపై అవగాహనను పెంచుటకు తరచూ ర్యాలీలు, గ్రామ స్థాయి సమావేశాలు ఏర్పరుస్తూ, ప్రజలను చైతన్య పరుస్తుంది.

**ఆర్ట్స్ సంస్థ, పెద్దపేట, శ్రీకాకుళం జిల్లా**





**చెట్టుకు కాయని కాయ, అది తింటేనే దాని రుచి తెలుస్తుంది. (మొట్టికాయ)**

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం

లయ సంస్థ, పరిచయ్ విభాగం తూర్పు గోదావరి జిల్లా అడ్డతీగల గ్రామంలో జూన్ 5వ తేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై బాలబాలికలకు చిత్రలేఖనం మరియు వ్యాస రచన పోటీలను నిర్వహించింది. 20 మంది బాలబాలికలు పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పర్యావరణ ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ, చెట్ల పెంపకం వల్ల కలిగే లాభాలు, ఆవశ్యకత వంటి అంశాలపై పిల్లలకు అవగాహన కల్పించబడింది. మితిమీరిన ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ముఖ్యంగా భూమికి, జీవరాశికి కలిగే వివిధ రకాల నష్టాలను తెలియజెప్పడంతో పాటు, వీటి వినియోగాన్ని తగ్గించడంలో పిల్ల పాత్రపై చర్చించింది. అనంతరం చిత్రలేఖనం మరియు వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించడమైంది. పిల్లలు రూపొందించిన కొన్ని చిత్రాలను / వ్యాసాలను ఇక్కడ చూడవచ్చు.


OUR ENVIROMENT

Environment is the natural and which surrounding the earth and makes a particular and geographical are human being animal plants and other living and non-living things exist.

Adeverse the human effect

① The discharge of untreated of industrial waste and other unsafe substance in to water bodies caused water pollution.

② The air has polluted because uncontrolled release of harmful industrial and vehicular smoke into air.

③ our environment also suffers from soil and noise pollution.

④ The excessive emission of green house gases caused an increase in substance temperature of planet earth and un limately leading a situavation.

Kolalitha
class 6th
7382422737


ENVIROMENT

K. Devisrikalyan

Interduction:-

Enviroment is nothing but our surrounding having Living and non-living objects

Eco system:-

the basic unit of nature is called ecosystem. ecosystem have biotic and abiotic componet biotic component means living organisms in an ecosystem abiotic non-living componet in an ecosystem

Polluction:-

Polluction is nothing but spoiling earth. there are three types of polluction:- air polluction water polluction sound polluction

air polluction:-

Industrial waste gases contains sulphour dioxide, nitrogen oxide mixes with air is called air polluction

causes of air polluction:- air polluction causes lung cancer, lung effects


B. Sathi Reddy


Ch. Sriram



School: Srichatanya School
Name K.Devi Srikalyah

**water pollution :-** Papermill and other factory waste materials mixes with water is called water pollution

**causes of water pollution :-** water pollution causes T.B, cholera, typhoid etc

**Sound pollution :-** Big noise is nothig but sound pollution

**Steps to save environment**

* Save tree
* Save water
* use bycycles

* Save water save life
* Reduce voilance create silence.
* each one plant one
* Go Green



K. Lalitha

# Save environment

**Save environment :** Living and non-living things depends upon environment and natural

* Pollution control should be imposed strictly.
* Restriction on the use of fossil fuel should be imposed on its
* Emission of carbon-dioxide and other green house gases should be controlled and to save our envornment.

People and organization celebration of environment day 5th of June.



Today is environment day

K. Lalitha
class 6th
7382422737







Ch.V.V.S. Sai Kumar





B. Konda Babu



B. Lova Raju Dora





K. Devi Sri Kalyan

## దారిపక్క చెట్టు

మరోసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం వచ్చేసింది. ఎండలు భగభగ మండిపోతున్నాయి. ఈ ఎండలిలాగే మండుతూ పోతే ఒకేసారి ఆకస్మాత్తుగా ఎంత విపత్తు జరుగుతుందోనని ఆందోళన చెందేవారు ఎక్కువమందే ఉన్నారు.

ఇదిలా వుంచితే వెనుక కరుణశ్రీ గారు 'పుష్పాన్ని తుంచబోతే అది ఏడ్చిందని 'పుష్పవిలాపం' కావ్యం రాసారు. మరి మన విశాఖలో వంద సంవత్సరాలపైనే ఆయుష్షు కలిగిన చెట్లు ఒక్కటొక్కటి వీరుల్లా నేలకూలిపోతుంటే కరుణశ్రీ గారు ఉంటే చెట్టుకో కావ్యం రాసుండేవారేమో.

రోడ్డు విస్తరణలో విశాఖలో ఎన్నో చెట్లు ప్రాణాలు కోల్పోతున్నాయి. సాంకేతికంగా మనిషి ఎంత అభివృద్ధి చెందినా, చెట్టు ప్రాణాన్ని కాపాడే అభివృద్ధి మాత్రం పరిపూర్ణంగా సాధించలేదేమో! రోడ్డు ఇరుకైంది నిజమే. ట్రాఫిక్ పెరిగిపోయి యాతన అనుభవిస్తున్నాము అది నిజమే. అలా అని చెట్టును నరికితే... కూలిస్తే అదెంత యాతన అనుభవించి ఉంటుందో! రేపు మనమెంత బాధపడాలో!!

ఈ మర్రిచెట్టు కిందే ఆ ఊరి మంగలి మూడు దశాబ్దాలుగా గెడ్డాలు గీస్తూ, ఊళ్ళో రాజకీయాలు చెప్తూ కాలం వెళ్ళదీశాడు. బేరాల్లేకపోతే మర్రిచెట్టు నీడలో చల్లగా కూర్చున్న కాలం దొర్లిపోయింది. ఆ మంగలికి ఆస్థి లేదు... ఆ మర్రిచెట్టే ఆస్థి... తెల్లవారే బుల్‌డోజర్ వచ్చి ఆ ఆస్థిని కొల్లగొట్టేసింది. చింతచెట్టు కింద స్కూలు పిల్లల కోసం ఉన్న బడ్డీకొట్లు, బొండాల దుకాణం, సోడా పాక, కాఫీ హొటల్, రాజు గారి కిళ్ళీ బడ్డీ అన్నీ ఆ చెట్టుని నమ్ముకున్నవే.

ఆ దారిన నడిచే బాటసారులకు, ఎడ్ల బళ్ళకి, సైకిల్ చోదకులకి అందరికీ నీడనిచ్చి సేదతీర్చాయి ఆ చెట్లు. కాలం స్తబ్ధత తొలగిపోయింది, పెనుశబ్దంతో వచ్చిన మార్పుకి ఆగే పనిలేదు. ఒకటే పరుగు... ఈ పరుగులో చెట్టు కింద సేద తీరే అవసరం లేదు. కారులో ఏసీ వేసుకుని పరుగు పరుగున గమ్యానికి చేరాలన్న తొందరే గాని చెట్టేమైపోతే మనకేం.?

వందలాది సైనికుల్లా నిలబడిన దారి పక్క తాటిచెట్లు మరి ఇక కనపడవు. వాటి మధ్య నుంచి చందమామని చూడలేం. వంపులు తిరిగిన మా కృష్ణరాయపురం చెట్టుని చూసే కదా! భావుకుడైన దర్శకుడు వంశీ ఆ చెట్టు దృశ్యాన్ని తన సినిమాలో తమాషాగా చొప్పించాడు.

రాజుగారి కాలంలో దారిపక్కన తాతలు బాటసారుల కోసం, మనవడు మనవరాళ్ళ కోసం మొక్కలు నాటారు. మనవళ్ళు ఫలాలు అనుభవించేసారు. మరింక వాటి అవసరం లేదు. అవి నేడు దారికి అడ్డమైపోయాయి. దారిని వెడల్పు చేయాల్సిందే కాదనలేం. మరి విస్తరణ చేసిన దారి పక్కన తిరిగి మొక్కలు నాటే తాతయ్యలు ఏరి?

అందరూ తమ ఇళ్ళలో మనీప్లాంట్లు సీసాలో పెంచుకుని నిద్రపోతున్నారు... ష్ మౌనంగా వినండి, ఎక్కడో మరో చెట్టు రోదిస్తోంది... వినిపించిందా?

– **హరి**, కార్టూనిస్ట్

(జూన్ 5 పర్యావరణ దినోత్సవం సందర్భంగా)